స్థాపకులు : నెల్లూరు వెంకట్రామకోటారెడ్డి

ప్రస్తుత : నెల్లూరు శ్రీనివాసులురెడ్డి

జమీన్‌రైతు

సంపుటి : 76 సంచిక : 19 13.5.2005 శుక్రవారం 12పేజీలు వెలపత్రి: రూ.3.00

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బాంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే


మీ డి.ఆర్. ఉత్తమ ★★★ హోటల్స్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

పెనుకొండతో పెరిగిన ప్రతిష్ట

పెనుకొండ ఉప ఎన్నికకు అభ్యర్థి నిర్ణయంలో తన మాట నెగ్గించుకున్నాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు. పరిటాల రవి హత్యపై రాష్ట్రం మొత్తం



వుడుకు మిడుకుగా వున్న సమయంలోనే - ఉప ఎన్నికలో తాము సూరి భార్య భానుమతికి టిక్కెట్ ఇవ్వబోమని; తెలుగుదేశం కూడా రవి భార్యకు టిక్కెట్ ఇవ్వకుండా వుండాలని ప్రతిపాదించారాయన. రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాల నివారణకు దీనితో నాంది ప్రస్తావన చేస్తామని కోరారు. అయితే ఆ ప్రతిపాదనను తెలుగుదేశం నేత చంద్రబాబు నాయుడు పట్టించుకోలేదు. ఒక్క పెనుకొండలో టిక్కెట్లు ఇవ్వక పోయినంత మాత్రాన ఫ్యాక్షన్ రాజకీయాలు తొలగి పోవని తేలికగా మాట్లాడారాయన. మామూలు పరిస్థితులైతే - తన ప్రతిపాదనను చంద్రబాబు పట్టించుకోలేదు కాబట్టి, తాను కూడా కాంగ్రెస్ గెలుపు కోసం భానుమతికి టిక్కెట్ ఇవ్వక తప్పలేదని చెప్పి, ఆమెను నిలబెట్టే అవకాశం ముఖ్యమంత్రికి వుండింది. కానీ ఆయన ఆ అవకాశాన్ని వినియోగించుకోలేదు. మొదటి నుంచి ఒకేమాట మీద నిలబడ్డాడు.

అనంతపురం జిల్లాలో పరిటాల రవి హత్య తర్వాత సూరి కుటుంబానికి దక్కిన రాజకీయ ప్రాధాన్యత అంత తేలికగా తీసి వేయదగింది కాదు. ఆ జిల్లాలో సూరి మాట వేద వాక్కుగా

భానుమతి టిక్కెట్ విషయంలో వైఎస్ స్థిర నిర్ణయం అభినందనీయం

చలామణి అవుతున్నదిప్పుడు. జైలు నుంచి అతడు పంపే ఆదేశాలను తుచ తప్పకుండా పాటించే వారు కాంగ్రెస్ పార్టీలోనే కాదు, సాధారణ జనంలో, అధికార యంత్రాంగంలో కూడా లెక్కకు మించి వున్నారు. రవి లేక పోయినా ఆయన కుటుంబ పలుకుబడి, అనుచరుల వత్తిడి ఎంతమాత్రం తగ్గలేదని; ఏ మాత్రం అవకాశం దొరికినా తమ ప్రాణాలకు ప్రమాదం తప్పదని రవి ప్రత్యర్థులందరిలోను భయం వుంది. రవితో పాటుగా అతడి అనుచర వర్గాన్ని సమస్తం అణిచి వేయాలన్న కోరిక వారిలో పెల్లుబుకుతున్నది. ఆ కోరిక తీర్చడం ఒక్క సూరి వల్లనే సాధ్యం అన్న నమ్మకం వారిలో కల్గడం వల్లనే సూరి మాటకు అంత విలువ, ప్రాధాన్యత ఏర్పడుతున్నాయి.

ఈ ఎన్నిక ఈ రెండు వర్గాలకు ప్రాణంతో సమానం. ఇందులో గెలవలేకుంటే పరిటాల రవి వర్గం రానున్న నాలుగేళ్లలో దాదాపు పూర్తిగా తుడిచి పెట్టుక పోయే ప్రమాదం వుంది. కనీసం రవి సతీమణి ఎమ్మెల్యే అయితే - పోలీస్ స్టేషన్‌లలో ఇతరత్రా ప్రభుత్వం ద్వారా కొంత ఉపశమనం పొందవచ్చు. ఆమె కూడా ఎమ్మెల్యే కాలేక పోతే - ఇక రవి వర్గీయులు వూరు వదలి వెళ్లి పోవలసిందే తప్ప - ఏమి జరిగినా ఎవరు ఆదుకుంటారు? అదే సమయంలో సూరి వర్గానికి కూడా తమ నాయకురాలిగా భానుమతి ఎన్నికైతే చాలా వుపయోగం. గత పది పన్నెండేళ్లుగా పరిటాల రవి తన ఎమ్మెల్యే హోదాను అడ్డం పెట్టుకుని గ్రామాలలో తన ప్రత్యర్థులకు ఎటువంటి ప్రభుత్వం సహాయం అందకుండా చూశాడు. రేషన్ షాపు డీలర్‌షిప్పులు, విలేజ్ అసిస్టెంట్ పోస్టులు వంటి వాటిలో సూరి మనిషి లేకుండా తుడిచి పెట్టేశాడు. సూరి వర్గం అన్న పేరు వస్తే ఇల్లు, పింఛను వంటి వాటిలో కూడా అవకాశం దొరకొది కాదు. భానుమతి ఎమ్మెల్యే అయితే ఆ లోపాన్ని సవరించుకోవచ్చు అనేది వారి ఆశ. దానికి మించి ఇంతకాలం తమపై ఎటువంటి అరాచకాలు జరిగాయో - ఇకనుంచి తాము వాటిని జరిపించవచ్చు అన్నది కోరిక.

తొరవ 7వ పేజీలో

సిఎస్‌పై శంక

సోమశేఖర కమిషన్ నియామకాన్ని హైకోర్టు కొట్టివేయడం తన ప్రతిష్టకు భంగంగా భావిస్తున్న ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ఈ పరిస్థితికి చీఫ్ సెక్రటరీ చేసిన తప్పిదం అనే భావనలో వున్నట్లు తెలుస్తున్నది. కమిషన్ పునరుద్ధరణ చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు, దానికి సంబంధించి లీగల్ ఒపీనియన్ తీసుకోమని ఫైల్ మీద వ్రాశారట వైఎస్. అయితే ఆ ఫైల్ తన వద్దకు రాగానే, సిఎస్ మోహన్ కందా లీగల్ ఒపీనియన్ అవసరం లేదని చెప్పి, నేరుగా కమిషన్ నియామకం వుత్తర్వు ఇప్పించారు. అయితే

తొరవ 7వ పేజీలో

నేనే తప్పు చేయలేదు; మందుల కొనుగోలులో వేలు పెట్టలేదు!

గత వారం 'జమీన్‌రైతు'లో వ్రాసిన వార్త కథనంపై కేంద్రమంత్రి శ్రీమతి పనబాక లక్ష్మి సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఆరోగ్య శాఖలో సహాయ మంత్రిగా వున్న ఆమెకు ఎటువంటి అధికారిక ఫైళ్లు పంపవద్దని క్యాబినెట్ మంత్రి అంబుమణి రామదాసు ఒక సంచలనాత్మక ఉత్తర్వు చేసిన సంగతి



తెలిసిందే. ఆయన ఆ ఉత్తర్వు ఇవ్వడానికి కారణం ఏమిటి అనే చర్చ జరుగుతున్నదని; పనబాక లక్ష్మి గారు నాసిరకం మందులు సరఫరా చేసే ఒక కంపెనీ నుంచి మందులు కొనుగోలు చేయమని అధికారుల మీద వత్తిడి తెస్తుండడంతో; ఆ విషయం ప్రధాన మంత్రి దృష్టికి తీసుక వెళ్లి మరీ ఆమెను అధికారిక ఫైళ్లకు దూరం పెట్టారనే మాట విన్పడుతున్నదని గత వారం వ్రాశాము. ఈ అభిప్రాయం తప్పు అంటున్నారు లక్ష్మి గారు. ఆరోగ్య శాఖలో మూడు ప్రధాన విభాగాలు వున్నాయని; హెల్త్, ఫ్యామిలి వెల్ఫేర్, ఆయుష్ అనే ఆ మూడు విభాగాలలో తనను ఆయుష్ మాత్రమే చూడమని క్యాబినెట్ మంత్రి కోరారని; అయితే కేవలం ఆయుర్వేదం వంటి భారతీయ వైద్య విధానాలకు

జమీన్‌రైతు వార్తాకథనంపై పనబాక

పరిమితం అయిన ఆయుష్ విభాగం వద్దని; అన్ని విభాగాలలో ప్రమేయం వుండాలని కోరానని; తన వాదన వినక ముందు ఆయుష్ విభాగాన్ని తనకు కేటాయిస్తూ ఒక జిఓ ఇచ్చారని; ఆ తర్వాత దాన్ని రద్దు చేస్తూ అన్ని విభాగాలలో అవకాశం ఇచ్చారని ఆమె వివరణ ఇస్తున్నారు. ఇప్పుడు తనకు అన్ని రకాల ఫైళ్లు వస్తున్నాయని; తన

తొరవ 7వ పేజీలో

ధర్నాలలోనూ చంద్రబాబు హైటెక్!

చంద్రబాబు ఏమి చేసినా విలక్షణంగా వుంటుంది; ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ప్రతిదీ హైటెక్ రీతిలో వుండాలని తపన పడేవాడు. ప్రతిపక్ష నాయకుడిగా వుండవలసి వచ్చినా ఆ బుద్ధి మాత్రం మారలేదు. అధికారంలో వున్నన్ని రోజులూ ఆయనకు ధర్నాలు, ప్రదర్శనలంటే ఎక్కడలేని చిరాకు. ధర్నాలంటే దేశ ద్రోహం అన్నట్లు మాట్లాడేవారు. అందువల్లనే సెక్రటరియేట్ చుట్టు ప్రక్కల ఎక్కడా ధర్నాలకు అవకాశం లేకుండా చేసి పారేశాడు. ఎన్టీఆర్ రాక ముందు సెక్రటరియేట్ వెనుక విశాలమైన ఖాళీ స్థలం వుండేది. అక్కడ వుద్యమాలతో పాటు బహిరంగంగా సభలు కూడా జరుపుకునే వారు. బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు పేరుతో ఎన్టీఆర్ చాలా స్థలం వుపయోగ పెట్టాడు. చంద్రబాబు రాగానే నెక్లెస్ రోడ్డు పేరిట, ఎన్టీఆర్ ఘాట్ పేరిట, ఐమాక్స్ థియేటర్ కోసం, ఇతరత్రా నిర్మాణాలతో అంగుళం స్థలం మిగలకుండా చేసి పారేశాడు. దానితో ధర్నాలు చేసుకునే వారిని ఇందిరా పార్కు దగ్గరకు తరలించి పారేశారు. అయితే అదీ చంద్ర



వీధుల పాలైన తెలుగుదేశం అధినేత

బాబుకు నప్పలేదు. ఆ స్థలంలో ఎన్టీఆర్ స్టేడియం కట్టి ఆందోళన కారులను వీధిలో పడవేశాడు.

కాంగ్రెస్, సిపిఎం వంటి రాజకీయ పక్షాలే కాకుండా - వుద్యోగ సంఘాల వంటి వారు కూడా ఇందిరా పార్కు ముందున్న నాలుగు లైన్ల రోడ్లలో సగం ఆక్రమించి ధర్నాలు జరుపుతున్నారింత కాలం. వారికా దుర్గతి పట్టించిన చంద్రబాబుకు తన తప్పు ఇప్పుడు తెలిసి వచ్చింది. తాను చిరాకు పడే ధర్నాలు తానే చేయవలసి రావడంతోపాటు; తాను కూడా వీధుల్లో నిలబడి గోల చేయవలసి వచ్చింది. రైతుల ఆత్మహత్యల మీద నిన్న ఉదయం ధర్నా చేసిన చంద్రబాబును చూసిన వారికి చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవా అన్న సామెత గుర్తుకు వచ్చింది. అయితే ఇంత కాలం మనం చూసిన ధర్నాలు వేరు; చంద్రబాబు జరిపించిన ధర్నా వేరు. సాధారణంగా ఇటువంటి కార్యక్రమాలకు హైదర్స్ వద్ద జమఖానాలు బాడుగకు తీసుకుని; రోడ్లలో పరిచి, వాటి మీదనే


తొరవ 7వ పేజీలో

బలమైన పునాదే... మా కాన్సెప్ట్

ఘనమైన ఫలితాలే... మా ఆబ్జెక్ట్


అందుకు...

నిదర్శనమే ఈ S.S.C. రిజల్ట్స్





CH. MANJUSHA
HT No. 445967




550
D. Sarath Chandra
HT No. 445515


542
K.S. Vamsi Krishna
HT No. 446271


542
R.V. Yaswanth
HT No. 446355


538
B. Naveen Yadav
HT No. 445927


538
P. Vinodh Kumar
HT No. 446324

మ్యాథ్స్ ఎనాలసిస్

100 కి 100 మార్కులు సాధించిన విద్యార్థులు	- 3
100 కి 95 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు	- 26
100 కి 90 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు	- 53

సైన్స్ ఎనాలసిస్

100 కి 95 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు	- 23
100 కి 90 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు	- 43

ఈ విజయాలు సాధించిన మా విద్యార్థులకు మరియు కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికీ శుభాభినందనలు


537
P. Rajesh Vardhan
HT No. 445930


535
M. Prathyusha
HT No. 446315


534
E. Pramod
HT No. 445766


533
KYS Srinivas
HT No. 446030


533
N. Yamuna Rani
HT No. 446424


532
P. Pawanbharadwaj
HT No. 445599


532
Ch. Bhargavi
HT No. 445762


531
D. Jagadeesh
HT No. 446243


530
B. Srikrishna Teja
HT No. 446209


530
V. Sravya
HT No. 446225


530
I. Risheeka
HT No. 446289


529
M.Durgapradhyumna
HT No. 446124


526
S.Skandha Harshitha
HT No. 445437


526
PS Karthik
HT No. 445698


524
YV Sai Teja
HT No. 445432


524
G. Nagaveni
HT No. 445495


523
K. Bhaskar Sharani Reddy
HT No. 445490


523
B. Suresh
HT No. 446114


523
D. Krishna Chaitanya
HT No. 446303


522
M. Ishwarya Kalapriya
HT No. 445525


520
M.V. Krishna Sudeep
HT No. 445459


520
R. Bharath Kumar
HT No. 446036


518
M. Rama Krishna
HT No. 446134


517
RVLMS Ramana
HT No. 446394


516
V. Vishnu Swaroop
HT No. 446437


512
B. Sagarika
HT No. 445785


511
M. Anvesh Reddy
HT No. 445506


508
A. Adarsh
HT No. 445916


508
V. Vijayaprasanth
HT No. 446312


506
Ch. Vasanth Kumar
HT No. 446357


506
NP Vinesh
HT No. 446391


504
K. Subrahmanyam
HT No. 445775

504
S. Srujan
HT No. 445950

504
Ch. Vamsikrishna Reddy
HT No. 446227

504
S. Prathyusha
HT No. 446230

504
K. Kaushik Reddy
HT No. 446340

501
S. Avinash Reddy
HT No. 446351

500
Md. Azhar Zamal
HT No. 445722

H.T. No	NAME	Marks	H.T. No	NAME	Marks	H.T. No	NAME	Marks
445666	MOHAMMED AZHARUDDIN S	499	1278761	MOBEEN TAJ SK	469	445918	MANOJ KUMAR GUNUPUDI	408
445806	HARSHITHA MAJJIGA	499	446376	SHOHEB FAROOQI	468	446339	ANIF BAIG MD	408
445949	ADITYA VARDHAN DVS	497	445418	MOHAMMAD SHAREEF SK	467	446371	RAVI KISHORE P	408
445580	JAHNAVIDHAR GANDAVARAM	496	445815	AVINASH MEKA	465	445944	KHALEEL SHAIK	408
446027	TASMEER AHMED SYED	495	445777	RAVINDRA TEJA K	464	445948	RAJA KARTHIK MODEM	403
446125	VYSHNAVI BOMMISETTY	494	446228	ADITYA S N V	464	445597	NAGAVISWATEJA GIDDALURU	401
446135	KIRAN KUMAR SANNAREDDY	494	445915	SAI KUMAR REDDY KAMIREDDY	460	446385	GURU AVINASH MULLUMUDI	396
445541	RAVI TEJA K	493	446425	SANDEEP KUMAR BACHALA	455	445429	GOWTHAM V	391
1280178	PAVAN KUMAR DAGGUPATI	492	445516	SRINATH PENDYALA	454	446377	VENKAT KAMIDI	389
445814	VIKRAM VEMIREDDY	491	445731	SIVA TEJA P V	454	446095	MUZEEB AHMED SYED	387
445436	QADIRUNISSA BEGUM S	489	446032	CHAITANYA HARSHATEJA A	450	446256	ESHA PALLAVA GOLI	382
445546	TEJASWINI PULIMI	484	445461	GOWTHAM CHITRALA	450	445412	VAISHNAVI SAKALA	377
445567	JULNARHAFIZ SYED	483	446122	SAIKRISHNA AC	450	445683	MUNI KISHORE B	371
446219	SUDHEESH SRIKANTAM	480	446429	GIREESH KUMAR KANCHI	445	445673	KAVYA MYPATI	368
445507	KIRAN KUMAR UDATHA	480	446362	SULEKHYA VADANALA	444	445736	KAVYA REDDY PALLETI	364
445748	PHANENDRA BABU ANDURU	478	445914	SUBHASH REDDY I	443	445912	ASWINY KUMAR K V	364
446342	SEKHAR REDDY SURAM	476	445933	SUMANTH KUMAR KODURU	442	445498	SRAVAN KUMAR REDDY K	361
445735	NIKHILA G V	476	446405	VYSHNAVI VEMI REDDY	441	445479	MAHESH C D	358
446293	RAJASEKHAR P	475	446334	HEMANTH KUMAR PONNURU	441	1278502	USHA NAGA SRAVANI DASU	358
446283	LEELA MANOHAR MORE	474	445795	SAI ABHISHEK YELLA	437	445559	SUKEERTHI MUPPALASETTY	352
446132	ANUROOP ALLADA	474	445705	VENKATAARAVINDKUMAR K	434	446336	VINOD R	350
445423	ANUDEEP KUMAR S	473	445746	KISHAN TEJ MITTA	433	445911	MUNIDINESH A	331
446359	JHANSIBAI BALAJI SINGH	473	446440	ANOSH BASHA SYED	433	446060	SWETHA REDDY S	329
446296	RAM VINAYAK M	472	446309	ADITYA POTTOBOIYANA	431	445435	BHANU PRATHAP S	323
1278782	KARTHIKKUMAR PVP GALI	472	1279091	AJAY KUMAR BORA	429	446093	SAI SRAVYA MUPPIRALA	321
445785	GOWTHAMI PRAVALLIKA MV	471	446298	CHAITANYA MADAM	428	445759	DILEEP C	277
445817	SIDDHARTHACHOWDARY DOMA	471	446034	TULASI SIRIGIRI	428	445481	PARVEZ SHAIK	243
445570	DWARAKATIRUMALA MUVVALA	470	445744	LAKSHMI SRINIVASULU V	427	446099	IMRAN KHAN	216
446267	MANU DEEPTHI KALIKI	469	446285	KALYANI PIDATHALA	427			

స్కూల్ ప్రత్యేకతలు

- అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బోధనా సాధనాలు
- గ్లోబలైజ్డ్ మాడ్యూల్స్ ద్వారా స్మార్ట్ క్లాసెస్ ప్రోగ్రామ్
- ఇంటర్నెట్ అనుబంధ హోమ్ అసైన్‌మెంట్స్
- కిడ్స్ లాబొరేటరీ
- సెంట్రలీ సౌండ్ సిస్టమ్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్

సర్వరీ నుండి 10వ తరగతి వరకు...

అడ్మిషన్లు జరుగుచున్నవి

IIT ORIENTED PROFESSIONAL SCHOOL

నారాయణ కాన్సెప్ట్ స్కూల్

డే & రెసిడెన్షియల్

మినీబైపాస్ రోడ్, రామలింగాపురం, నెల్లూరు. ఫోన్ : 2324936, 2310548

web : www.narayanaconceptschools.org

అంతర్జాతీయ ప్రమాణాలతో ఆవిష్కృతమైన నారాయణ కాన్సెప్ట్ స్కూల్ మీకు ఆహ్వానం పలుకుతోంది.

జల జగడాలు ప్రమాదకరం!

గోదావరి నది మీద ఆంధ్రా సరిహద్దులకు ఆనుకుని పదకొండు నీటి నిల్వ ప్రాజెక్టులు కడుతున్నది మహారాష్ట్ర ప్రభుత్వం. అవి నీటి నిల్వ ప్రాజెక్టులే తప్ప, నీటి పారుదల ప్రాజెక్టులు కాదు. తమ రాష్ట్రంలో పారే నదుల నీటిని వీలైనంత అధికంగా నిల్వ చేసుకుని, అవసరాలకు వాడుకోవాలన్న కక్కుర్తితో వ్యవహరిస్తున్నది మహారాష్ట్ర ప్రభుత్వం. ఈ జబ్బు ఇది వరకటి నుంచే కర్నాటకకు బాగా వుంది. అటు కావేరి జలాలను తొక్కి పెట్టడం ద్వారా తమిళనాడును, ఇటు కృష్ణా నీటిని బిగపట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఇబ్బందిపెట్టడంలో కర్నాటక చరిత్ర అందరికీ తెలిసిన సంగతే.

గోదావరి విచిత్రమైన నది. ఆంధ్ర సరిహద్దుల వరకు దానిలో పెద్దగా ప్రవాహం వుండదు. నిజామాబాద్ ఎగువ శివార్లలో కట్టిన శ్రీరామ్‌సాగర్ రిజర్వాయర్ పూర్తిగా నిండడం అనేది ఎప్పుడో కానీ జరగదు. కానీ అదే జిల్లా దిగువ శివార్లకు వచ్చేసరికి గోదావరి పురవడి అమాంతం పెరిగి పోతుంది. మొత్తం ఆంధ్ర రాష్ట్ర అవసరాలు తీర్చడానికి సరిపడా నీటితో పొంగి పొర్లుతుంది - ఆ హద్దు దాటిన తర్వాత నుంచి. అయితే ఎగువ భాగంలో వచ్చే కాసిన్ని నీటితో మాత్రమే నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల రైతాంగం తమ గొంతు తడుపు కోవాలి. ఆ నీటిని తమ హద్దులో కట్టడి చేయడం కోసమే ఈ 11ప్రాజెక్టులు కడుతున్నది మహారాష్ట్ర ప్రభుత్వం. అదే జరిగితే శ్రీరామ్‌సాగర్ ఇక శాశ్వతంగా ఎండి పోయినట్లే లెక్క. ఎగువ ప్రాంతంలో కట్టే నీటి ప్రాజెక్టుల వల్ల ఎటువంటి ఇబ్బందులు వస్తాయో ఇప్పటికే ఆల్మట్టి రిజర్వాయర్ నిరూపించింది. 150ఏళ్ల కృష్ణా డెల్టా చరిత్రలో ఎరుగని దుర్భిక్షాన్ని ఈసారి అనుభవంలోకి తెచ్చింది ఆల్మట్టి. అదే దుస్థితి ఇక నుంచి గోదావరి డెల్టాకూ దాపురిస్తుంది.

గోదావరి, కృష్ణా నదుల నీటి పైన కర్నాటక, మహారాష్ట్రలకు ఎంత హక్కు వుందో మనకూ అంతే వుంది. ఏ నదిలో, ఏయే భాగంలో ఎంత నీరు ప్రవహిస్తుందో అంచనా కట్టి; అందులో నుంచి ఎవరు ఎంత వాడుకోవాలో నిర్దేశించే జల ఒడంబడికలు వున్నాయి. వీటిని అమలు చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. అందుకోసమే రాష్ట్రాలు కట్టే ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం అనుమతి తీసుకోవాలి అన్న నిర్దేశం. కానీ ఇటు మన రాష్ట్రము; అటు కర్నాటక, మహారాష్ట్రలు కూడా ఈ నియమాన్ని యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. ఎవరి స్వోమతను బట్టి వారు, ఎవరి దురాశను బట్టి వారు చిత్తంవచ్చిన ప్రాజెక్టులు కట్టి పడేస్తున్నారు. ఫెడరల్ రాజ్యాంగ స్ఫూర్తిని బహిరంగంగా ఉల్లంఘిస్తున్నారు. ఎంత మాత్రం సమర్థనీయమైన విషయం కాదిది.

కృష్ణానదిలోని వరద నీరు ఆధారంగా మనం తల పెట్టిన తెలుగుగంగ, హంద్రినీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టుల పట్ల మొదట్లోనే అభ్యంతరం చెప్పింది కర్నాటక ప్రభుత్వం. కానీ మనం విన్పించుకోలేదు; నీవు నేర్పిన విద్యే నీరజాక్షా అన్నట్లు - మన గోడు ఏ మాత్రం విన్పించుకోకుండా ఆల్మట్టి రిజర్వాయర్ కట్టి, దాని ఎత్తు విపరీతంగా పెంచి, కృష్ణాలో వచ్చే ప్రతి నీటి బొట్టును తమ రాష్ట్రంలోనే భద్రంగా దాచి పెట్టుకున్నారు వారు. ఇప్పుడా కోవలోనే నడుస్తున్నది మహారాష్ట్ర. నదీ ప్రవాహానికి తాము ఎగువన వున్నాము కాబట్టి తామేమి చేసినా చెల్లిపోతుంది అన్నది వారి అభిప్రాయంగా కన్పడుతున్నది. ఇది ఎంత మాత్రం సమర్థనీయం కాదు.

జిమ్మీరైతు

కేంద్రంలో ప్రభుత్వాలు బలహీనం కావడం వల్లనే ఈ విపరీత ధోరణులు అన్నది వాస్తవం. ఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఇది తప్పు, ఇది న్యాయం అని గట్టిగా చెప్పగల స్థితిలో లేదు కేంద్రం. పైగా రాష్ట్రస్థాయిలో రాజకీయ పార్టీలు ఏ రోటికాడ ఆ పాట పాడుతున్నాయి. ఆల్మట్టి ఎత్తు పెంచాలని, కృష్ణా నీటిని క్రిందకు వదలరాదని కర్నాటకలో ఆందోళన చేసే కాంగ్రెస్ పార్టీ; ఆల్మట్టి ఎత్తు తగ్గించకుంటే ఒప్పుకోము, కృష్ణా నీరు బిగపడితే సహించము అని రచ్చ చేస్తున్నది - ఆంధ్రప్రదేశ్‌లో. కాంగ్రెస్, బిజెపి వంటి జాతీయ పార్టీలు; తెలుగుదేశం, జనతాదళ్ వంటి ప్రాంతీయ పార్టీలు కూడా ఒకే ధోరణిలో వ్యవహరించడం విశేషం. ఏ రాజకీయ పార్టీలోనూ జాతీయ భావన, స్ఫూర్తి లేవు. వ్యక్తులలో వలె రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో కూడా స్వార్థం పై చెయ్యి సాధిస్తున్నది. చాలా ప్రమాదకర పోకడ ఇది. కావేరి జలాల విషయంలో కర్నాటక, తమిళనాడు రాష్ట్ర ప్రజల మధ్య ఎటువంటి ఆవేశ కావేషాలు చెలరేగుతున్నాయో చూస్తూనే వున్నాము. కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలను ఒక సక్రమ దారిలో పెట్టకుంటే ఆ ప్రమాదం మన విషయంలోను రేపొత్తే అవకాశం వుంది. దేశ సమైక్యతకు, సమగ్రతకు భంగం కల్గించే ఆ ప్రమాదాన్ని నివారించవలసింది - కేంద్ర ప్రభుత్వమే. కృష్ణా, గోదావరి నదులలో నీటి లభ్యతను మరొకసారి లెక్క కట్టి; ఏయే రాష్ట్రం ఎంతెంత నీరు వాడుకోవాలో, ఏయే ప్రాజెక్టులు కట్టుకోవాలో స్పష్టంగా నిర్ణయించి; ఆ నిర్ణయాన్ని కఠినంగా అమలు పరచడం అవసరం. అది ఎంత త్వరగా జరిగితే అంత మేలు.

జిమ్మీరైతు

13-5-1955

పేజీలు:12 వెల:0-2-0

ముద్దు పెట్టుకొన్న యువ దంపతులకు శిక్ష

కృష్ణనగర్ అనే పట్టణంలో ఒక యువ దంపతులు ఒక తిరునాళ్లకు పోయి, సరదాగా రంగుల రాట్నం ఎక్కి తిరుగుతూ, మధురావేశంలో పరస్పరం ముద్దు పెట్టుకున్నారట. ఇది అసభ్యము అని పోలీసులు పట్టుకొని కేసు పెట్టగా, ఆ అమాయక ప్రేమ జీవులకు ఆరేసి వారాల శిక్ష వడ్డించారు న్యాయమూర్తి. క్షమించమంటే సహేమిరా అన్నది న్యాయస్థానం.

ఆ యువ దంపతులు ఎంత దురదృష్టవంతులో!

నెల్లూరు muచ్చట్లు సర్వేపల్లి బై - ఎలక్షన్

నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజక వర్గంలో గోపాలరెడ్డి గారు రాజీనామా చేసిన కారణంగా ఏర్పడిన ఖాళీలో బై-ఎలక్షన్ జులై 11తేదీలోగా పూర్తి కావాలని ఎలక్షన్ కమీషన్ ఉత్తర్వు జేసింది. గత ఫిబ్రవరిలో జరిగిన కొత్త అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ప్రథమంగా జరుగుతున్న బైఎలక్షన్ కూడా యిదే.

వివరాలు: నామినేషన్లు మే 25, పరిశీలన 30, నామినేషన్ల ఉప సంహరణకు తుది రోజు జూన్ 2, పోలింగ్ జులై 3.

50 ఏళ్ల క్రితం

బెజవాడ రామిరెడ్డి కుప్ప తగుల బెట్టిన కేసు

బెజవాడ రామిరెడ్డి గారి ధాన్యం కుప్ప 18-4-55తేది తగుల బెట్టబడిన సందర్భంలో అరెస్టు చేయబడి జామినుపై విడుదలై వున్న 1. గంగపట్నం శామ్యేలు, 2. గంగపట్నం బ్రహ్మయ్య, 3. అల్లూరు వెంకటస్వామి, 4. జువ్వగుంట చిన్నవాడు. ఈ నలుగురిపై 435 సెక్షన్ క్రింద నేరం ప్రతిపాదిస్తూ నెల్లూరు జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో 2తేది ధార్పీటు పెట్టబడింది. ఈ నలుగురు గూడ పై 107 సెక్షన్ క్రింద జామీన్ కేసులో ముద్దాయిలుగా వున్నారు.

గూడూరు ఆర్బన్ బ్యాంకు ఎలక్షన్

10తేది జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక గావడం హర్షింపతగింది. అధ్యక్షులుగా డివిస్ రెడ్డి, కోశాధికారిగా పసుపులేటి సిద్ధయ్య నాయుడు, డైరక్టర్లుగా కోటారెడ్డి రమణా రెడ్డి, దివిరత్నం, పూడి వీరాస్వామయ్య, బగ్గు వెంకటాచలం, ఓదూరు పరిధి గారలు ఎన్నికైనారు.

జెట్టి కర్మంత్రం

నెల్లూరు లక్ష్మీపురంలో జెట్టి సుందరయ్య కర్మంత్రం చక్కగా జరిగింది. ఏదైనా భర్త పేరుతో శాశ్వత స్మృతి గల్పించమని రుక్మిణమ్మ గారి సరుగు తున్నాం.

ఏందులో తగ్గిన రుచిని శివారెడ్డి పద్యంతో భర్తీ చేసుకోండి.

కూడు పులుసు కుర్మ, పరవాలి పాంబారు

తరువ 10వ పేజీలో

రాష్ట్రాన్ని ముక్కలు చేయవద్దు

ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణాను వేరు చేయాలనుకోవడం తల్లి నుంచి బిడ్డలను వేరు చేయడం వంటిది. అన్ని ప్రాంతాల నాయకులు, దేశ భక్తుల త్యాగం వల్లనే ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అది మరిచి స్వార్థ ప్రయోజనాలను ఎంచి రాష్ట్రాన్ని విడగొట్టాలనుకోవడం దారుణం. తెలంగాణా రాష్ట్ర సమితి కాని, సినిమాలు తప్ప, మరే విషయం పైనా లేశమంతైనా అవగాహన లేని విజయశాంతి లాంటి వారు కాని తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా వేరు పడాలనడం విడ్డూరం. నిజంగా తెలంగాణాపై ప్రేమ వుంటే ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఏడాది కాలంలో టిఆర్ఎస్ నాయకులు ఎంత వరకు కృషి చేశారన్నది ప్రశ్న. అధికారంలో వున్నారు కాబట్టి కేంద్రంలోనూ, రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలు రాబట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు కదా? తెలంగాణాను విడదీసినంత మాత్రాన అభివృద్ధి జరిగిపోతుందనుకోవడం వట్టి భ్రమ. స్వప్రయోజనాలను ఆశించి నాయకులు ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు వేయడం ఏ మాత్రం క్షమార్హం కాదు.

నెల్లూరు — వి.అరుణకుమారి

అవివేక చర్య

ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య సేవలు సరిగ్గా అందక రోగులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దీనికి తోడుగా ప్రభుత్వ వైద్యులకు ప్రైవేటు ప్రాక్టీసు చేసుకొనేందుకు ప్రభుత్వం అనుమతినివ్వడం అవివేకమైన చర్య.

జనవాణి


ఇప్పటికే ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు అధ్వానంగా వుంది. నిషేధం వున్న ప్రభుత్వ వైద్యులు సొంత ప్రాక్టీసు పెట్టుకొని విధులకు సక్రమంగా హాజరు కావడం లేదు. వైద్యులు ప్రభుత్వ ఆస్పత్రులలో తమ విధులు సక్రమంగా నిర్వహించక నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ స్థితిలో వున్న ప్రభుత్వ వైద్యులకు, ప్రైవేటు ప్రాక్టీసు చేసుకొనే వెసలుబాటును ప్రభుత్వం ఇవ్వడం దారుణం. దీనివల్ల సామాన్య ప్రజలకు వైద్య సేవలు దూరమయ్యే ప్రమాదముంది. కార్పొరేట్ ఆస్పత్రులకు రాష్ట్రంలో ఎంతమంది ప్రజలు పోగలుగుతున్నారు? ప్రభుత్వ వైద్యులను ప్రైవేటు ప్రాక్టీసుకు అనుమతించడం వల్ల సరైన సౌకర్యాలు, వైద్య సేవలు లేక అసలే దీనావస్థలో వున్న ప్రభుత్వ వైద్యశాలలను ఇంకా దిగజార్చడమే.

కోవూరు — ఎం.సునీత

మర్మం తెలియని మూత

కోవూరు థర్మల్ స్టేషన్ నెల్లూరు శివార్లలో ఒక కొండగుర్తుగా నిల్చి వుండేది. హైదరాబాద్ నుంచి నెల్లూరు వచ్చే ప్రయాణీకులు కోవూరు థర్మల్ స్టేషన్‌ను చూడగానే సామాన్లు సర్దుకొనేవారు. 40 ఏళ్ల పాటు నెల్లూరీయులకు కరెంటు సరఫరాలో లోటుపాట్లు లేకుండా నెల్లూరు థర్మల్ స్టేషన్ చూసిందనాలి. అటువంటి స్టేషన్‌ను మూయమని రహస్య జీఓ వచ్చింది. స్పిన్నింగ్ మిల్ మాదిరి

తరువ 10వ పేజీలో



తోరణం కట్టగానే గుర్తొచ్చేది చందన
ప్రతి ఇంటిలోనూ ఇదే ఆదరణ!!
శుభం! సౌభాగ్యం!
చందన వస్త్రాలతో మరింత మంగళప్రదం
మీ అభిరుచికి తగిన కంచి పట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు,
సూటింగ్స్, షర్టింగ్స్, అన్నీ చందనలో కొలువై వున్నాయి.
మా ధరలు గ్యారంటీగా తక్కువ ధరలు
ISO 9001 : 2000 గుర్తింపు పొందిన సంస్థ
చందన బ్రదర్స్
G.T. రోడ్
నెల్లూరు
CREDIT & DEBIT CARDS ACCEPTED
పట్టు, ఫ్యాన్సీ, వర్కుశారీస్, చుడీదార్స్, గార్మెంట్స్, రెడిమేడ్స్, కిడ్స్‌వేర్, సూటింగ్స్ - షర్టింగ్స్

నెల్లూరు సంగతులు

ఈ ఎండలకు బ్రతికేదెలా?

ఈ వారంలో ఒక్కసారిగా నెల్లూరులో ఎండ తీవ్రత పెరిగి పోయింది. శనివారం 102 ఫారిన్ హీట్ డిగ్రీలుండిన ఎండ బుధవారానికి 110 డిగ్రీలయ్యింది. ఎండకు తోడు వీస్తున్న వడగాలులకు ఇప్పటికి ఐదు మంది జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు భానుడు చండ్ర నిప్పులు

తల్లడిల్లుతున్న జనం

చెరుగుతున్నాడు. ఎండ, వడగాలులకు నగరంలోని సంతపేట, నవాబుపేట, వేదాయపాళెం, మూలాపేట, చాకలివీధుల్లోని బావులతో పాటు చెరువులోని నీటిమట్టం ఒక్కసారిగా తగ్గి పోయింది. పసిపిల్లలు, వృద్ధులు ఎండలకు తట్టుకోలేక సొమ్మసిల్లి పోతున్నారు. బెట్ట జ్వరాలతో చిన్న పిల్లల ఆస్పత్రులు

తొరవ 11వ పేజీలో



నెల్లూరు జడ్పీ మీటింగ్ హాల్‌లో ప్రజాపథంపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విజయరామరాజు. జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు, జిల్లా కలెక్టర్ రాజశేఖర్ ప్రక్కన వున్నారు.

ఇదో దళారీ వైకల్యం

దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమంతో పాటు వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టి వీరి శ్రేయస్సును అహర్నిశలు పాటు పడుతోంది. కాని వికలాంగులనే నిర్ధారణను పొందే సర్టిఫికేట్ల కోసం వచ్చే వారిని దళారులు తమ మాయ మాటలతో మోసగించి డబ్బులు

వికలాంగుల ధైన్యం

గుంజుతున్నారు. ప్రతి సోమవారం పెద్దాస్పత్రిలో వికలాంగులను నిపుణులైన డాక్టర్లు పరీక్షించి సర్టిఫికేట్లు ఇస్తారు. వైకల్యం గల వ్యక్తులు తమ వ్యాధికి సంబంధించిన వివరాలు, సంబంధిత చికిత్స పొందిన పత్రాలు జతపర్చి దరఖాస్తు చేసుకోవాలి. గుడ్డి, చెవిటి, మూగ, మానసిక వైకల్యం గల వారిని ఆయా

తొరవ 11వ పేజీలో

కల్తీ పట్టని శాల్తీలు

నెల్లూరు నగర పాలక సంస్థలోని కల్తీ నిరోధక విభాగం నిద్రావస్థలో వుంది. నిత్యావసర వస్తువులు, తినుబండారాలు, కూల్‌డ్రింకుల్లో కల్తీ ఎక్కువై పోయినా పట్టించుకొనే వారు లేరు. నగర పరిధిలో ఎవరైనా కల్తీ సరుకులు అమ్మితే నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగంలోని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల బృందం వారిని పట్టుకొని నేర స్థాయిని బట్టి శిక్షించాల్సి వుంది. నెల్లూరు నగర పాలక సంస్థ అయ్యాక ఒకే ఒక్కరోజు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు కాలం చెల్లిన బిస్కెట్ ప్యాకెట్లు, కూల్‌డ్రింకు సీసాలను పట్టుకొని సరిపెట్టుకొన్నారు.

తొరవ 11వ పేజీలో

చీరవిప్పిన "తెలుగు మహిళలు" చెరసాలలో

నెల్లూరుకు చెందిన తెలుగు మహిళలు కొందరు బెంగుళూరులో వ్యభిచరిస్తూ కర్నాటక పోలీసులకు గత వారం పట్టుబడ్డారు. వీరు చెప్పిన చిరునామాలను, అవి వాస్తవమా కాదా అని కర్నాటక పోలీసులు నెల్లూరు స్పెషల్ బ్రాంచి పోలీసులను వివరణ అడిగారు. దీంతో ఈ వ్యవహారం బయట పడింది. బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన తెలుగు మహిళా నాయకురాళ్లు కొందరు నిరుపేద యువతులను తీసుకొని బెంగుళూరు, మైసూరు, ఊటీకి బయలుదేరారు. మార్గ మధ్యలో మజిలీ చేస్తూ వ్యభిచరించడం అలవాటట. వీరంతా బెంగుళూరులోని లాడ్జిలో వుండగా కర్నాటక పోలీసులు పట్టుకొన్నారు. వుద్యోగాలిప్పిస్తామని యువతులను మభ్యపెట్టి కర్నాటక తీసుక వెళ్లినట్లు విచారణలో తెలుసుకొన్న పోలీ

బెంగుళూరులో కంపు కంపు

సులు తెలుగు మహిళా నాయకురాళ్లను మాత్రం అరెస్ట్ చేసి యువతులను నెల్లూరు బస్సు లెక్కించారట. వీరితో పాటు రేబాలకు చెందిన ఒక బ్రాందీషాపు యజమాని కూడా పోలీసులకు దొరికాడు. వీరందరిని కర్నాటక పోలీసులు కోర్టుకు హాజరు పర్చారు. బుచ్చి తెలుగు మహిళలు గత కొన్నేళ్లుగా ఇక్కడి అమ్మాయిలను తీసుకెళ్లి బెంగుళూరులో వ్యభిచార రొంపిలో దింపుతున్నారట. కాలం కలిసిరాక కర్నాటక పోలీసులకు దొరికి పోయారు. తెలుగు మహిళలకు ఇదేం పాడుబుద్ధ!

అర్బన్ హెల్త్ సెంటర్లకు వైద్య పరికరాలు

నెల్లూరు, గూడూరు, కావలిలలో వున్న అర్బన్ హెల్త్ సెంటర్లకు వైద్య పరికరాల పంపిణీ కార్యక్రమం 7తేది

తొరవ 11వ పేజీలో

అశ్లీల జోరు ఆగదా?

నెల్లూరు నగరంలో అడుగడుగునా గోడలపై దర్శనమిస్తున్న సినిమాల అశ్లీల పోస్టర్లు యువతను పెడత్రోవ పట్టిస్తున్నాయి. వీటికి వ్యతిరేకంగా విద్యార్థి, మహిళా సంఘాలు అప్పుడప్పుడు ఆందోళన చేస్తున్నప్పటికీ పోలీసు శాఖ వీటిని నివారించలేక పోతూంది. ఉద్యమించిన ఒకటి రెండు వారాలు పోస్టర్లపై బ్లూరంగు పూసేసి, తర్వాత యథాతథంగా గోడలపై అంటిస్తున్నారు. నగరంలోని రెండు థియేటర్లలో రెగ్యులర్‌గా, అప్పుడప్పుడు ప్రధానమైన థియేటర్ల లోనూ అశ్లీల చిత్రాల ప్రదర్శన కొన

తొరవ 11వ పేజీలో



ప్రజల మనిషి - పోలంరెడ్డి



ప్రజా సమస్యల
పరిష్కారమే ధ్యేయంగా
ప్రజాపథం కార్యక్రమంలో
అలుపెరుగని
శ్రమికునిగా శ్రమించి
ప్రజల మనిషివయ్యారు.
కోవూరులో మీరిక
తిరుగులేని ప్రజా నేత
మీ మాట... బాట
మాకు ఆదర్శం.



సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి
ప్రభోత్సవ కమిటీ ఛైర్మన్,
కొళువాడ కామాక్షితాయి దేవస్థానం.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి
ఎమ్మెల్యే, కోవూరు

వల్లకాడును వదలరా?

కాదేది కబ్జా కనర్హమంటూ నెల్లూరు నగరంలోని ప్రధానమైన రెండు హిందూ శ్మశాన వాటికలను సైతం దురాక్రమణ దారులు ఆక్రమించేశారు. బోడిగాడి తోటలో ఒకటిన్నర ఎకరా, పొదలకూరు రోడ్డులోని చెరువు దగ్గర రెండెకరాల శ్మశాన స్థలం అప్పనంగా కాజేశారు. శవాల కాల్చుకు ఇబ్బంది లేక పోయినా పూడ్చుకొనే సంప్రదాయం గల వారికి, దురాక్రమణల దారులకు నిత్యం మరుభూముల్లో జగడాలు తప్పడం లేదు. ప్రతి ఒక్కరి ఉమ్మడి ఆస్తిగా భావించాల్సిన ఈ శ్మశానాలను దురాక్రమించి భవనాలు కట్టిన వారికి మునిసిపాలిటి అక్రమ కొళాయి కనెక్షన్లు ఇవ్వగా, విద్యుత్ శాఖాధికారులు ఉదారంగా కనెక్షన్లు ఇచ్చారు. హిందూ శ్మశాన వాటికల్లో ఆక్రమణలు తొలగించి ప్రహరీగోడ నిర్మించి వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని పదేళ్ల క్రితం మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. కార్పొరేషన్ అయినా ఈ ప్రతిపాదన కార్యరూపం ధరించలేదు. ప్రతియేటా సంక్రాంతి

తొరవ 11వ పేజీలో

ఇక ఎస్‌ఐల బది'లీలలు'

జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న పలువురు ఎస్‌ఐలు ఈ నెలాఖరున బదలీ కానున్నారు. తాము కోరుకొన్నచోటికి పోస్టింగుల కోసం ఇప్పటికే పలువురు ఎస్‌ఐలు ఎమ్మెల్యేల్ను, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నెల్లూరు నగరంలో ప్రస్తుతం పనిచేస్తున్న నలుగురు ఎస్‌ఐలకు స్థాన చలనం తప్పదంటున్నారు. వన్‌టౌన్ ఎస్‌ఐగా పనిచేస్తున్న విక్రమ్ శ్రీనివాసరావు ఇక్కడకు వచ్చి మూడేళ్లు కావడం వల్ల ఆయనకు బదలీ ఖాయం. ఫిఫ్త్‌టౌన్ ఎస్‌ఐ మాణిక్యరావుకు బదలీ తప్పేట్లు లేదు. ఈ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని పోలీసు ఉన్న తాధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఈ మధ్య ఆ స్టేషన్ పరిధిలో ఒక వారంలోనే మూడు హత్యలు జరిగాయి. అదనపు ఎస్పీ మూర్తి ఈ స్టేషన్ విజిట్‌కు వెళ్లి ఎస్‌ఐ పనితీరు బాగా లేదని రిపోర్టు వ్రాశారు. టు టౌన్, త్రీ టౌన్, ఫోర్త్ టౌన్ ఎస్‌ఐలపై కూడా బదలీ వేటు పడుతుందని భావిస్తున్నారు. ఎస్‌ఐలతో పాటు నెల్లూరు సిఐ నజీర్ బాష ఇక్కడకు వచ్చి మూడేళ్లు కావడంతో ఆయనకు బదలీ తప్పేట్లు లేదు. గుంటూరు, రేపల్లె సిఐలుగా పనిచేస్తున్న రజనీకాంత్‌రెడ్డి, రామకృష్ణలు ఈ పోస్టు కోసం పోటి పడుతున్నారు. ఎస్‌ఐలు, సిఐల బదలీల

తొరవ 11వ పేజీలో

జిల్లా వార్తలు

బకాసుర ఎం.ఇ.ఓ

వింజమూరు ఎంఇఓ విద్యాశాఖ నిధులను ఒక పథకం ప్రకారం స్వాహా చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ 2002లో వింజమూరు ఎంఇఓగా నియమితులయ్యారాయన. స్టేషనరీ గ్రాంటుగా విడుదలవుతున్న లక్షలాది రూపాయల్లో 50 శాతం దొంగ లిక్కలు చూపి స్వాహా చేశారన్న ఆరోపణలున్నాయి. గాలి పటాల పండుగ సందర్భంగా 56 స్కూళ్లకు నిధులు మంజూరు కాగా 20పాఠశాలలకే నిధులిచ్చి మిగతా తన జేబులో వేసుకొన్నట్లు తెలిసింది. పాఠశాల మరమ్మత్తులకు మంజూరైన ఐడ్పీ నిధుల్లో తన వాటాగా లక్ష రూపాయలు కమీషన్ తీసుకొన్నాడట. బ్రిడ్జి స్కూల్ ఇన్‌ఛార్జిగా పనిచేసినప్పుడు తప్పుడు హాజరు చూపి సరకుల మాయాజాలం చేసిన ఘనత కూడా వుంది. కార్యాలయానికి పెయింటింగ్ పేరిట 50వేలు డ్రా చేశారట. వింజమూరు గిరిజన కాలనీలో

కొరవ 12వ పేజీలో



నెల్లూరు సెంట్రల్ డ్రగ్ స్టోర్‌లో అర్బన్ హెల్త్ సెంటర్లకు మైత్ర పలికరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

భగ్గుమన్న నకిలీ పెట్రోల్

బుచ్చిరెడ్డిపాళెంలో నకిలీ పెట్రోల్ అమ్మకాలు జోరందుకొన్నాయి. కొనుగోలు రేటు తక్కువగా వుండి ఆదాయం ఎక్కువగా వుండడంతో వ్యాపారులు ఈ అక్రమ మార్గంలో నడుస్తున్నారు. బుచ్చిలో మూడు పెట్రోలు బంకులున్నాయి. ఒక పెట్రోల్ బంకులో పనిచేసే వుద్యోగి గత కొన్ని రోజులుగా వైట్ పెట్రోల్ (నాఫ్తాలిన్ ఆయిల్) చెన్నై నుంచి లీటరు 22 రూపాయలకు తెస్తున్నారు. దీంట్లో మరొక రూపాయం కలిపితే పెట్రోల్‌గా మారిపోతుంది. ఈ కల్తీ కార్యక్రమాన్ని బుచ్చిలోని రామచంద్రాపురం కోళ్ల ఫారాల దగ్గర చేస్తారు. అనంతరం సంగం, దగదర్తి, కలిగిరి, కావలి ప్రాంతాలకు రహస్యంగా అమ్మకానికి పంపేస్తారు. ప్రతినిత్యం 10 బ్యారెల్స్ అంటే రెండువేల లీటర్ల వైట్ పెట్రోల్‌ను చెన్నై నుంచి తెప్పిస్తున్నారంటే నకిలీ పెట్రోల్ అమ్మకం ఉధృతిని అర్థం

కొరవ 8వ పేజీలో

కామాక్షిబ్రహోత్సవాలు

జొన్నవాడ కామాక్షమ్మ బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుంచి జూన్ 7తేది వరకు జరుగుతాయి. 28తేది అంకురార్పణ, 29తేది తిరుచా ఉత్సవం, 30తేది శేషవాహనం, 31తేది పురుష మృగంపై కామాక్షమ్మ ఊరేగుతుంది. జూన్ 1తేది సింహ, 2తేది హంస వాహనాలు, 3తేది రావణసేవ, 4తేది వెండినంది సేవ, 5తేది రథోత్సవం జరుగుతాయి. 6తేది కళ్యాణోత్సవం,

కొరవ 8వ పేజీలో

సేవ్‌ది క్రాప్ - షేవ్ ది ఫండ్

బుచ్చి కాంగ్రెస్, తెలుగుదేశం నేతలు కుమ్మక్కై సేవ్ ది క్రాప్ పథకం క్రింద మంజూరైన నిధులు స్వాహా చేశారు. ఈ స్వాహాకు ఇరిగేషన్ అధికారులు తమ వంతుగా సహకరించడం విశేషం. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు దగదర్తి మండలానికి సేవ్ ది క్రాప్ పథకం క్రింద నాలుగు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. రైతులు వేసిన పంట, నీరు లేక ఎండిపోతున్నప్పుడు నీటి వనరులు వున్న చోటు నుంచి నీటిని తరలించి పంటను

జడలు విప్పిన అవినీతి భూతం

కాపాడడమే ఈ పథకం ప్రధానోద్దేశ్యం. దగదర్తి మండలంలో ఈ పథకం క్రింద నిధులు తెలుగుదేశం పార్టీ వారు మంజూరు చేయించారు. ఆ తర్వాత అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వారు వచ్చారు. వెంటనే ఈ నిధుల విషయాన్ని ఇరిగేషన్ శాఖాధికారులు కాంగ్రెస్ నాయకులకు చెప్పడం, వాళ్లు డ్రా చేసుకోవడం బరిగి పోయింది. ఇంత బహిరంగ దోపిడీ జరిగినా తెలుగుదేశం పార్టీ నాయకులు తిరిగి ప్రశ్నించక పోవడానికి కారణం గతంలో వీరు చేసిన అవకతవక పనులను

కొరవ 8వ పేజీలో

ప్రజాపథమే మిన్న

ప్రజాపథం, జన్మభూమి కార్యక్రమానికి పొంతనలేదని రాపూరు ఎమ్మెల్యే ఆసం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. 9తేది నెల్లూరులోని తన ప్యగ్రహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రజాపథం గూర్చి వివరించారు. ఒక దశ - దిశ నిర్దేశనతో ప్రజాపథం కార్యక్రమం చేపట్టాం. ప్రజా సమస్యలు తెలుసుకొన్నాం. ఇందిరప్రభ పథకం ప్రగతి, పక్కా ఇళ్ల నిర్మాణం, ఉచిత

కొరవ 12వ పేజీలో

సాధారణమైన విద్యార్థులను చేర్చుకొని అసాధారణమైన మార్కులు తెప్పించడమే

మా శ్రీ నేతాజీ (MSR) పైలట్ హైస్కూల్ ప్రత్యేకత

2004-05 సం॥లో 500పైగా మార్కులు సాధించిన మా 32 ఆణిముత్యాలకు

ఇవే మా శుభాభినందనలు...

ఫలితాల విశ్లేషణ

తెలుగు	-	95
హిందీ	-	91
ఇంగ్లీషు	-	91
మ్యాథ్స్	-	100
సైన్స్	-	100
సోషల్	-	96

మ్యాథ్స్ 100/100
సైన్స్ 100/100

LKG to X Class (EM & TM)
అడ్మిషన్లు జరుగుచున్నవి

కష్టేఫలి

శ్రీ నేతాజీ MSR పైలట్ హైస్కూళ్లు

విజయమహాల్ ఎదురుగా, నెల్లూరు-1. ఫోన్: 2329470, 2326824, సెల్: 94402 83272, 93471 07345, 98660 10020

నెల్లూరు టౌన్‌లోని అన్ని ప్రాంతాలకు బస్సు, వ్యాను సౌకర్యము కలదు. హాస్టల్ వసతి కలదు.

నెల్లూరు వార్తలు క్షుణ్ణంగా

వడదెబ్బకు నగరంలో నలుగురి మరణం

గత వారం రోజులుగా కాస్తున్న ఎండలకు నెల్లూరు నగరంలో నలుగురు వడదెబ్బ తగిలి ప్రాణాలొదిలారు. పెద్దాస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన రాఘవయ్య (76) అనే వృద్ధుడు చికిత్స పొందక ముందే చెట్టు క్రింద కుప్పకూలి పోయాడు. వెంగళరావు నగర్‌కు చెందిన తలమంచి వెంకటేశ్వర్లు (75), ఆచారి వీధిలోని టీ దుకాణంలో పని చేసే బాలుడు దీపకుమార్ (12) టీ పట్టు కెళ్తూ వీధిలోనే ప్రాణాలొదిలారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద 69 ఏళ్ల గుర్తు తెలియని వృద్ధురాలు వడదెబ్బకు గురై ప్రాణాలు పోగొట్టుకొని వుండడాన్ని ఆర్టీసి వుద్యోగులు గుర్తించారు. ఎండ ఇదే విధంగా వుంటే మరణాలు పదుల సంఖ్యకు చేరుకోవడం ఖాయం.

బ్లూ కిరోసిన్‌తో నడుస్తున్న బస్సులు

నెల్లూరు నగరంలో వందకు పైగా తిరుగుతున్న సిటి బస్సులలో 40 బ్లూ కిరోసిన్‌తో నడుస్తున్నాయి. ఈ కిరోసిన్‌ను రేషన్‌షాపులలో బడుగు, బలహీన వర్గాలకు పోస్తారు. డీజిల్ రేటు లీటరు 28 రూపాయలు పలుకుతుండడం, బ్లూ కిరోసిన్ పది రూపాయలకు దొరుకుతుండడంతో సిటి బస్సుల యజమానులు బ్లూ కిరోసిన్ వైపు మొగ్గు చూపుతున్నారు. రేషన్‌షాపుల్లో పంపిణీ చేయాల్సిన కిరోసిన్, సిటి బస్సులు నడిపే వారికి ఏ విధంగా దొరుకుతుందనే విషయమై జిల్లా అధికారులు విచారణ చేయించాల్సిన అవసరం లేదంటారా?

వైఎస్ ప్రభుత్వం అన్నింటా విఫలం

రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమయ్యిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రసేనా రెడ్డి ఆరోపించారు. ఈ రోజు (13తేది) నెల్లూరులో విలేకరులతో మాట్లాడారు. అధికారం చేపట్టిన నాడు ఉచిత విద్యుత్ ఫైలుపై అట్టహాసంగా సంతకం చేసిన వైఎస్, ఈ పథకం అమలుపై ప్రస్తుతం రకరకాల ఆలోచనలు చేస్తున్నాడు. అధికారులపై పట్టు కోల్పోయాడు. ఏ విషయంలోనూ జవాబుదారీతనం లేదు. రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. రైతు పండించిన పంటపై నాలుగు శాతం పన్ను వేసే పద్ధతి ఏ రాష్ట్రంలోనూ లేదు. సాగునీటి కెండర్ల కాంట్రాక్టర్ల ఎంపికలోనూ పలు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సురేష్ రెడ్డి, నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, బాలకొండయ్య, ఆమంచర్ల శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ఎన్వి కృష్ణయ్య

నెల్లూరీయుడు, సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే ఎన్వి కృష్ణయ్య (75) ఆరోగ్యం క్షీణించడంతో చికిత్స నిమిత్తం చెన్నై తరలించారు. ఇటీవల ఆయనకు గుండెపోటు వచ్చింది.

నెల్లూరులో ఐజి

గుంటూరు రేంజ్ ఐజి కృష్ణంరాజు 12తేది నెల్లూరు వచ్చారు. నగరంలోని ట్రాఫిక్, సిసిఎస్‌లతో పాటు కప్పరాళ్లతిప్ప పోలీస్‌స్టేషన్ల తనిఖీ నిర్వహించారు. అయితే ఇదంతా గోప్యంగా జరిగింది. ఐజి వెళ్లే ప్రాంతాల వివరాలు ముందుగా చెబితే మావోయిస్టులు ఏమైనా చేస్తారన్న భయంతో ముందు ప్రకటించలేదు. పత్రికా విలేకరులను సైతం కలవను ఐజి ఇష్టపడలేదు.



నెల్లూరు హరనాధపురంలో తీవ్రమైన సమస్యలను వివరిస్తున్న హరనాధపురం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్‌వి.సుబ్బారెడ్డి ప్రక్కన అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు తెవిరత్నం, అధ్యక్షుడు సరోజంములు నాయుడు.

టెన్త్ ఫలితాల్లో రవీంద్ర భారతి వెలుగులు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నెల్లూరు ఫత్తేఖాన్‌పేటలోని రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ విద్యా సంస్థలో చదివిన విద్యార్థి కె.సుభాష్ 600మార్కులకు గాను 575మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానం పొందాడు. లెక్కలు, సైన్స్ సబ్జెక్టులలో ఈ విద్యార్థి నూటికి నూరు మార్కులు పొందడం విశేషంగా చెప్పుకోవాలి. స్కూలు నుంచి టెన్త్ పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 33 మంది 500లకు పైబడి మార్కులు తెచ్చుకొన్నారు. లెక్కల్లో నలుగురు, సైన్స్‌లో ఇద్దరు విద్యార్థులు నూటికి నూరు మార్కులు పొందారు. తమ స్కూల్‌లో చదివే విద్యార్థులకు ఎనిమిదవ తరగతి నుంచే ఐఐటి ఫౌండేషన్ కోచింగ్ ఇవ్వడం వల్ల పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొన్నారని కరస్పాండెంట్ ఎమ్మెస్ మణి చెప్పారు.

రిజిస్ట్రారాఫీసులో వుద్యోగుల సస్పెండ్

నెల్లూరు రిజిస్ట్రారాఫీసుపై అవినీతి నిరోధక శాఖాధికారులు దాడిచేసినప్పుడు లంచంగా వసూలు చేసిన మొత్తాలను కుర్చీలు, బెంచీల క్రిందకు విసిరేసిన రిజిస్ట్రార్ -2తో సహా మరో ఆరెండరును ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఏప్రిల్ 20తేది జరిగిన ఈ సంఘటనపై ఎసిబి అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపగా వుద్యోగులను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకొన్నారు.

ఎమ్వి కృష్ణయ్యకు డాక్టరేట్

నెల్లూరు విఆర్ కళాశాలలో కెమిస్ట్రీ శాఖాధిపతిగా పదవీ విరమణ చేసిన ఎమ్వి కృష్ణయ్యకు ఎస్వీ యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చింది. పైరిక్రాయిడ్ పురుగు మందులపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ఇచ్చారు.

కాకాణికి ఘన స్వాగతం

రాపూరు నియోజక వర్గం నుంచి పిసిసి సభ్యునిగా రెండవ పర్యాయం ఎంపికై నెల్లూరు వచ్చిన కాకాణి గోవర్ధన రెడ్డికి ఈ రోజు (13తేది) ఘన స్వాగతం లభించింది. రైల్వేస్టేషన్ నుంచి సంజయ్ గాంధీనగర్‌లోని ఆయన ఇంటి వరకు అభిమానులు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కన్వీనర్ నవమణి, పొదుపులక్ష్మి గ్రూపు లీడర్లు మస్తానమ్మ, నన్నేబి ఆయనను పూలకిరీటం, కాంగ్రెస్ కండువాతో సత్కరించారు. పొదలకూరు మండల అధ్యక్షుడు నేదీ మాలకొండారెడ్డి, సర్పంచ్ కాసు బ్రహ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.రమణారెడ్డి పలువురు కార్యకర్తలు స్వాగత ర్యాలీలో పాల్గొన్నారు.

చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు చేయూత

పేద పిల్లల గుండె ఆపరేషన్లు చేయించే నిమిత్తం ఏర్పాటు చేసిన చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు నెల్లూరు బాలాజీనగర్‌కు చెందిన రైస్‌మర్చంట్ సివి సుబ్రహ్మణ్యం 5వేల రూపాయల విరాళాన్ని ఫౌండేషన్ ఛేర్మన్ కెవి రత్నంకు 9తేది అందించారు.

శుభప్రారంభం

నిరూప
చిన్న పిల్లల హాస్పిటల్
విజయమహల్ గేటు దగ్గర, రైలు కట్ట వీధి, (మూడుహాళ్లకు పోవుదారి)
నెల్లూరు - 1. ఫోన్ : 2328987



మే 15, 2005
ఆదివారం
ఉదయం
11.30 గం॥లకు


ప్రారంభకులు
శ్రీ బి.శివధర్‌రెడ్డి గారు, I.P.S.
Superintendent of Police, Nellore.

NICU ప్రారంభకులు
శ్రీ డా॥ జెట్టి శేషారెడ్డి గారు
Superintendent of PPC, Nellore.

ఆపరేషన్ థియేటర్ ప్రారంభకులు
శ్రీ డా॥ రామలింగారెడ్డి గారు
Ankal Reddy Memorial Hospital & Educational Institutions & Sree Rama Group Theatres, Allagadda

సదుపాయాలు: ➤ నెలలు నిండని మరియు బరువు తక్కువ పిల్లలకు ప్రత్యేక ఎమర్జెన్సీ విభాగం - NICU ➤ ప్రాణాపాయంలో వున్న పిల్లలకు ప్రత్యేక ఎమర్జెన్సీ విభాగం - PICU ➤ నెలలోపు పిల్లలకు పచ్చకామెర్లకు (పసికర్లకు) ఫోటోథెరపీ ద్వారా చికిత్స (Phototherepy) ➤ అన్ని రకముల టీకాలు సరియైన పద్ధతిలో వేయబడును. (Vaccination) ➤ పిల్లల కోసం ప్రత్యేకమైన ఆటగది (Play Room) ➤ చిన్న పిల్లల సర్జికల్ విభాగం - PSU ➤ అధిక జ్వరం పిల్లలకు Hyperpyrexia Room సౌకర్యం.

నాలుగు సం॥రాల క్రితం స్థాపించబడిన
నిరూప చిన్న పిల్లల ఆసుపత్రి మీ
ఆదరాభిమానాలతో ఈనాడు మరింత
అభివృద్ధి చెంది స్వంత నూతన భవన
ప్రాంగణమునకు మార్చు శుభ సందర్భంగా
మీకిదే మా సాదర ఆహ్వానం!



డాక్టర్ కె.సోమనాధరెడ్డి (డా॥సోము)
M.B.B.S., D.Ch., FAGE., GCAS.,

శ్రీ చంద్రారెడ్డి జూనియర్ కాలేజి / శ్రీ చంద్రారెడ్డి మహిళాకళాశాల
వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు, ఫోన్ : 2333527, 2313944, 2319493
2005 మార్చి సీనియర్ ఇంటర్‌లో 900/1000పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు

MPC



Sk. Shafeer 962 | P. Naresh 943 | N. Srikanth 942 | G. Madhula 940 | D. Sai Rajesh 940 | Manoj Guptha 931 | A.Sreelakshmi 922



M. Hazma 922 | M. Sirisha 911 | K. Sumathi 905 | M. Monika 905 | D. Aruna 904 | K. Hemanth 902 | V. Haritha 900 | A. Madhumala 900

BiPC



C. Bharat 910 | U. Naveena 865

CEC



P.Surekha 781

MEC



U. Mohan 775

ఈ ఫలితాలకు సహకరించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి మా కృతజ్ఞతలు

Above 90% 16 | Above 75% 91 | Above 60% 227

ఇతర కళాశాలలో జూనియర్ ఇంటర్ చదివిన విద్యార్థులు సీనియర్ ఇంటర్ మా కళాశాలలో చేరవచ్చును.

జూనియర్, సీనియర్ ఇంటర్ అడ్మిషన్‌లు కొరకు సంప్రదించండి.

చైర్మన్: చంద్రారెడ్డి

పనబాక

మొదటి పేజీ కొరవ

ద్వారానే ఫైళ్లు క్యాబినెట్ మంత్రికి వెళ్తున్నాయని ఆమె వివరణ.

ఎటువంటి మందుల కంపెనీలతోను నాకు సంబంధం లేదు; ఏ కెండర్ ప్రక్రియలోను నేను భాగ్యం చేసుకోలేదు; ఎటువంటి వత్తిడి తేలేదు; ప్రజలకు సేవ చేసే అవకాశంగా మాత్రమే నేను మంత్రి పదవిని నిర్వహిస్తున్నాను; ఏ తప్పు చేయాలన్న ఉద్దేశం నాకు లేదు; ఇదంతా దుష్ప్రచారం మాత్రమే అని చెప్పారు పనబాక లక్ష్మి గారు. అనికేపల్లి గ్రామంలో ఉచితంగా ఇళ్లు కట్టిస్తామని చెప్పి మోసం చేసిన మౌలిన్ మిషన్ చర్చి నిర్వాహకుడిని కూడా తాను వదలి పెట్టడం లేదని; హోంమంత్రిత్వ శాఖ ద్వారా వత్తిడి తెచ్చి అతడి చేత ఇళ్లు కట్టించే ప్రయత్నం చేస్తున్నానని; అతడిని వదిలే ప్రసక్తే లేదని కూడా చెప్పారామె.

లక్ష్మిగారి వివరణపై మేము ప్రత్యేకంగా చర్చ జరపదలచడం లేదు. ఆమె చెప్పిన మాటను యథాతథంగా పాఠకుల ముందు పెడుతున్నాము. అయితే ఒక్కటే సందేహం - క్యాబినెట్ మంత్రి ఇచ్చిన ఉత్తర్వు కేవలం ఫైళ్లకు సంబంధించింది మాత్రమే. సహాయ మంత్రికి ఫైళ్లు పంపవద్దు అని మాత్రమే అందులో పేర్కొన్నారు తప్ప శాఖలు, విభాగాల కేటాయింపు వివరణ లేదు. ఆమె మాత్రం అది విభాగాల విభజన వల్ల ఉత్పన్నమైన ఉత్తర్వు అంటున్నారు. ప్రస్తుతానికి ఆమె మాటనే నమ్ముదాము.

పెనుకొండ

మొదటి పేజీ కొరవ

ముఖ్యమంత్రి నిర్ణయంతో ఆ ఆశలు ఆడియాసలయ్యాయి.

రాజశేఖరరెడ్డి గారు తీసుకున్నది చాలా సాహసోపేతమైన నిర్ణయం. ఫ్యాక్షన్ భూతం అణువణువునా ఆవరించి వున్న నియోజక వర్గంలో తమ పార్టీ ఫ్యాక్షన్ కుటుంబాన్ని ప్రక్కన పెట్టడం అంటే - ఎదుటి ఫ్యాక్షన్‌కు అనుకూలతను అప్పచెప్పినట్లు అన్న సంగతి ఆయనకు తెలియందేమీ కాదు. ఫ్యాక్షన్ నేపథ్యంలో నుంచి వచ్చిన వాడికి ఒకరు నేర్పవలసిన అవసరమేమీ లేదు. అయినా అంత గట్టి నిర్ణయం తీసుకున్నాడంటే - సూరి వర్గాన్ని ఏ మాత్రం ప్రోత్సహించినా పెనుకొండలో మారణకాండను ఆపలేము అన్న భయం ఆయనలోనూ వుండి వుండాలి. మరొక ప్రక్క - ఒకసారి సూరికి అవకాశం ఇస్తే ఇక ఈ జన్మలో అనంతపురం జిల్లాను అతడి ఫ్యాక్షన్ కబంధ హస్తాల నుంచి వెనక్కు తీసుకోలేము అన్న భయం కూడా వుండి వుండాలి. అయితే ఎన్ని భయాలు వున్నా - చంద్రబాబు, పరిటాల సునీతకు టిక్కెట్ ఇచ్చాడు కాబట్టి; ఆ పేరు చెప్పి తాను భానుమతికి ఇచ్చేసి వుండవచ్చు. పైపెచ్చు ఆమె, ఆమె వర్గీయులు ముఖ్యమంత్రి మీద తెచ్చిన వత్తిడి ఇంతా అంతా కాదు. వాటన్నిటిని తట్టుకోవడానికైనా

చంద్రబాబు

మొదటి పేజీ కొరవ

కూర్చొని ఆందోళన చేసి వెళ్లి పోయేవారు. ప్రతిపక్ష నాయకుడిగా రాజశేఖరరెడ్డి సైతం జమఖానాల పైనే కూర్చొనేవారు. కానీ చంద్రబాబు మాత్రం ఈ ధర్నాకు ముందు నాలుగు వేల కుర్చీలు తెప్పించి రోడ్డు మొత్తం పరిపించాడు. ఆందోళనకు వచ్చిన కార్యకర్తలంతా సుఖంగా ఆసీనులై వుపన్యాసాలు విన్నారు. ఆ క్రమశిక్షణ, ఏర్పాట్లు చూస్తే - వీధిలో జరిగే ధర్నాగా కన్పడలేదు. ఎన్టీఆర్ భవన్ లోపల ఏసి హాలులో సమావేశం వలె వుండింది. ధర్నాలలో కూడా హైటెక్ లేదా హైక్లాస్ పద్ధతి ప్రవేశపెట్టి తన ప్రత్యేకతను రుజువు చేసుకున్నాడు చంద్రబాబు.

సిఎస్

మొదటి పేజీ కొరవ

ఆ తర్వాత అది హైకోర్టులో నిలవలేదు. సిఎస్ గనుక ఆ రోజే లీగల్ సలహా తీసుకుని వుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని; ఆయన తొందరపాటుతో నిర్ణయం తీసుకున్నాడా లేక చంద్రబాబుకు సహాయపడడానికి చూశాడా అన్నది అర్థం కావడం లేదని ఒక సన్నిహిత మంత్రి దగ్గర వ్యాఖ్యానించాడట ముఖ్యమంత్రి. సిఎస్‌పై ఆయనకు ఇటువంటి శంకలు కలగడం ఇది ప్రథమం కాదు.



GREETINGS

బి.వి.రామిరెడ్డి గారు, M.A., B.L.,

కావలి బార్ అసోసియేషన్ సెక్రటరీగా ఎన్నికైన శుభ సందర్భంలో వారికి మా హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ...

G.వ్రీధుదాస్, M.A., B.L., M.L.కామేశ్వరరావు, B.Com., B.L.,
G.సీతపతిమూర్తి, B.L., K.రాధా, B.Com., B.L.,
K.E. బాబు, B.A., B.L., P.వ్రీధారరావు, B.Com., B.L.,

ADVOCATES, KAVALI

దివ్య సంస్మరణ



శ్రీ ప్రత్తి నరసింహులు శెట్టి గారు

వ్యవస్థాపకులు : సాయినాథన్ & కంపెనీ, నెల్లూరు

ఉన్నతమైన వ్యక్తిత్వం
సమున్నత నిరాడంబరత్వం
మూర్తీభవించిన మానవత్వం
పరిమళించిన ప్రేమామృత మూర్తిత్వం

మా జీవితాలలో వెలుగులు నింపిన తేజోమూర్తి
మా మనోమందిరాలలో దివ్యదీప్తి

మా తండ్రి శ్రీ ప్రత్తి నరసింహులు శెట్టి గారు

తేది 5-5-2005 గురువారం మమ్ములను వీడి దైవసాన్నిధ్యం చేరారు. వారి ఆత్మకు చిరశాంతి కలిగించాలని సాయినాథుణ్ణి ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

తేది 14-5-2005	శనివారం	శిలోద్యానన
తేది 15-5-2005	ఆదివారం	సపిండీకరణము
తేది 16-5-2005	సోమవారం	వైకుంఠసమారాధన

నెల్లూరు మండపాలవీధిలోని మా స్వగృహమున జరుగును.
కాన తెలియజేయడమైనది.

ప్రత్తి రవీంద్రబాబు (కుమారుడు)
మరియు
కుటుంబ సభ్యులు

సాయినాథన్ & కంపెనీ
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 2325078

బాబు ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 2324212

సాయి ఏజన్సీస్
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 2335678

బ్రహ్మోత్సవాలు

5వ పేజీ తొరవ

సాయంత్రం తెప్పోత్సవం, 7తేది అశ్వ వాహనంపై కామాక్షమ్మ గ్రామోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి చెప్పారు. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆమె కృపకు పాత్రులు కావాలని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య ఆకాంక్షిస్తున్నారు.

నాటక పోటీలకు నాటకాల ఎంపిక

బుచ్చిరెడ్డిపాళెంలో జూన్ 16 నుంచి 19తేది వరకు కళాసాగర్ సంస్థ నేతృత్వంలో అత్యంత వైభవంగా జరిగే నాటక పోటీలకు 13 నాటికలను ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షుడు దొడ్ల రమణయ్య యాదవ్ చెప్పారు. రెండు నెలల ప్రాథమిక పరిశీలన అనంతరం ఈ ఎంపిక చేశామన్నారు. రంగమంత్ర గుంటూరి వారి గ్రహణం, ది అమెచ్యూర్స్ డ్రమటిక్ అసోసియేషన్ చిలకలూరిపేట వారి వర్ష గింజలో లియ్యపు గింజ, నెల్లూరు శివ ప్రియ ఆర్ట్స్ వారి పర్ణశ్యాఘోష సాహిత్య పీఠం హైదరాబాద్ వారి సమానమ్, కళానికేతన్ వీరన్నపాళెం వారి బీజాక్షరాలు, విశ్వహిత కళానికేతన్ హైదరాబాద్ వారి ఇన్ కెమెరాలను ఎంపిక చేశారు. విశాఖపట్నం నుంచి పుడమి తల్లికి పురిటి నొప్పులు, పొన్నూరి నుంచి ఐదోగడి, రాజమండ్రి వారి ఆల్చం, నరసారావుపేట నుంచి బావ... బావ పన్నీరు, కళావాణి ఉభయ గోదావరుల వారి మిధునం, హైదరాబాద్ కళాపరిణితి వారి పావకంలో పుడక, గంగోత్రి పెదకాని వారి అంబోతు వాటికలను ప్రదర్శిస్తారు. ఈ నాటకోత్సవాల సందర్భంగా నెల్లూరీయుడు సినీ మాటల రచయిత రాజేంద్రకుమార్, దర్శకుడు అంజి శ్రీనులను సత్కరిస్తారు.

నకిలీ పెట్రోల్

5వ పేజీ తొరవ

చేసుకోవచ్చు. విజిలెన్స్, పోలీసులు, రెవెన్యూ యంత్రాంగానికి నకిలీ పెట్రోల్ తయారీ వ్యవహారం తెలిసినా పట్టించుకోక పోవడానికి వెనుక లంచాల భాగోతమే కారణమనాలి. జిల్లా ఉన్నతాధికారులు ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టాల్సి వుంది.

సేవ్ ది క్రాప్

5వ పేజీ తొరవ

అధికార పార్టీ నేతలు తిరిగి ప్రస్తావిస్తారన్నదే భయం. ఈ వ్యవహారమై జిల్లా కలెక్టర్ విచారణ జరిపిస్తే బుచ్చి, దగదర్తి, సంగం మండలాల్లో స్వాహా అయిన సేవ్ ది క్రాప్ పథకం నిధుల వివరాలు బయట పడతాయి.



శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం

జొన్నవాడ గ్రామం, బుచ్చిరెడ్డిపాళెం మండలం, నెల్లూరు జిల్లా.
ఫోన్స్: 08622 - 273595, 253095

బ్రహ్మోత్సవ ఆహ్వానం

28.05.2005 నుండి 7.06.2005 వరకు

పావన పినాకినీ నదీ తీరాన వెలసియున్న దివ్య క్షేత్రం జొన్నవాడ. ఈ పుణ్య క్షేత్రం త్రేతాయుగమున కశ్యపబ్రహ్మ యజ్ఞమొనరించిన కారణమున ఈ క్షేత్రం యజ్ఞ వాటికగా వ్యవహరించబడినది. కాలక్రమమున జొన్నవాడగా పేరొందినది. ఇట్టి క్షేత్రమున నెలవైయున్న **శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి** వారలను దర్శించుకొని శ్రీ స్వామి వారల కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

శ్రీ పార్థివ నామ సంవత్సర బ్రహ్మోత్సవములు


తేది03-06-2005	శుక్రవారం	రావణసేవ
తేది04-06-2005	శనివారం	వెండినందిసేవ
తేది05-06-2005	ఆదివారం	రథోత్సవం
తేది06-06-2005	సోమవారం	కళ్యాణోత్సవం (ఉదయం)
		తెప్పోత్సవం (రాత్రి)

దూర ప్రాంతముల నుండి దేవస్థానమునకు వచ్చు భక్తుల సౌకర్యార్థమై నిత్య అన్న దాన పథకము ప్రవేశపెట్టబడినది. సదరు పథకమునకు విరాళములు ఇచ్చు దాతలు క్రింది విధముగా పరిగణింపబడుదురు.

మహారాజపోషకులు	:	లక్ష రూపాయలు ఆపైన ఇచ్చువారు
రాజపోషకులు	:	రూ.50,000/- ఆపైన ఇచ్చువారు
పోషకులు	:	రూ.25,000/- ఆపైన ఇచ్చువారు
దాతలు	:	రూ.1,116/- ఆపైన ఇచ్చువారు

గమనిక : సదరు పథకమునకు చెల్లించు విరాళమునకు ఆదాయపన్ను చట్టం 1961 సెక్షన్ 80(జి) ప్రకారం ఆదాయ పన్ను నుండి మినహాయింపు సౌకర్యం కలదు.

ఉత్సవ కమిటీ సభ్యులు



సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి
ఛైర్మన్: ఉత్సవ కమిటీ

కాకాణి రాధాకృష్ణారెడ్డి (గంగవరం)
టి.మల్లారెడ్డి (పినుబల్లి)
కె.శ్రీనివాసులురెడ్డి (పూటుకూరు)
డి.ఏడుకొండలరావు (పడుగుపాడు)
ఎస్.పెంచలయ్య (జొన్నవాడ)
బి.సుబ్బారావు (పాటూరు)
ఎన్.ద్వారకనాథరెడ్డి (మినగల్లు)
బాలారవి (కోవూరు)



శ్రీకందం వెంకటసుబ్బయ్య, ఐ.ఏ.ఎస్.
సహాయ కమిషనర్ మరియు
కార్యనిర్వహణాధికారి

సినిమా

నా అందం మన్మధ బాణం

బాలీవుడ్‌లో హాట్ సుందరి స్థానం ఈ మధ్య తరచూ మారుతూంది. మల్లికా షెరావత్‌ను త్రోసిరాజని ఆ స్థానం పాయల్ రోహత్గీ ఆక్రమించేసింది. ఈ వ్యవహారమై ఆమె మాట్లాడుతూ సెక్స్ సింబల్‌గా ముద్ర పడినందుకు గర్విస్తున్నాను. ఇది పురుషాధిక్య ప్రపంచం. ఈ ఆధిక్యాన్ని చిత్తు చెయ్యాలంటే అందాలే ఆయుధాలు. అవి నాకున్నందుకు

పాయల్ మురిపెం

ఆనందంగా వుంది. తొలితొలి చిత్రం నాకు బ్రేక్ ఇచ్చింది. లైలా చిత్రంలో 30 ముద్దులు కురిపిస్తున్నాను. ఏడవటం, ఎక్స్‌పోజ్ చేసి ఆనందింప చెయ్యటం రెండూ నటనకు ముఖ్యమే. నేను నా తల్లితండ్రులకే జవాబుదారీగా వుంటాను. వాళ్లకు నా మీద నమ్మకం వుంది. ఇంక ఎవరేం అనుకున్నా నేను లెక్క చేయనంది. తెర వెనుక సిగ్గులేని పనులు చేస్తూ తెర ముందు ప్రాతివ్రత్యం ప్రదర్శించే కంటే తెర ముందు

కొరవ 11వ పేజీలో

బుల్లి తెరపై 'పెద్ద అందం'

ఇంతవరకు వెండితెరపై మెరిసిన ఊర్మిళ ఇకపై బుల్లి తెరపై కూడా తన వెలుగులు విరజిమ్మబోతోంది. కుట్రలు, కుతంత్రాలతో సాగే ఫ్యామిలీ సీరియల్స్‌కు భిన్నంగా ఓ థ్రిల్లర్ సీరియల్‌లో నటించేందుకు ఆమె అంగీకరించింది. రామ్ గోపాల్‌వర్మ ఆస్థాన హీరోయిన్‌గా పేరు తెచ్చుకొన్న ఊర్మిళ

ఊర్మిళ ప్రవేశం

వున్నట్టుండి సీరియల్‌లో ఎందుకు నటిస్తుందనే విషయం చర్చనీయాంశం అయ్యింది. ఇదే విషయాన్ని ఊర్మిళను అడిగితే స్టారీ ఇమేజి వున్న వ్యక్తులు ఎం చెసినా దాన్ని వంద రకాలుగా చెప్పుకోవడం ఈరోజు కొత్తేమీ కాదు. ఈ మధ్య నేను నటించిన 'నైనా' ఓ థ్రిల్లర్ సినిమా. టివి సీరియల్ కూడా

కొరవ 11వ పేజీలో



'సఖియా'లో తరుణ్, నొహిద

డబ్బు కోసం నటిస్తున్నా

తెలుగులో నటించి ఆ తర్వాత బాలీవుడ్‌లో బిజీ అయిన హీరోయిన్ ప్రీతిజింటాకు ముక్కు సూటితనం ఎన్నో ఇబ్బందులు తెచ్చి పెడుతుంది. కొంత లౌక్యం నేర్చుకో అని తల్లితండ్రులు చెబుతుంటారట. అయినా లౌక్యం నా కొద్దు; ఉన్నది వున్నట్లే మాట్లాడుతానంటుంది. దీని వల్ల ప్రీతిజింటా, ప్రీతి తంటాగా మారిపోయింది. ఆమెకు రాణీముఖర్జీ, కరీనాకపూర్ వంటి హీరోయిన్లతో గొడవలున్నాయి. ఈ విషయాన్నే ఆమె వద్ద ప్రస్తావిస్తే నాకు అబద్ధాలు చెప్పడం రాదు. వాళ్లనీ, వీళ్లనీ పొగడటం అసలే రాదు. ముందొకటి వెనకొకటి మాట్లాడుతూ ఆత్మ వంచన చేసుకోను. దేశ

ప్రీతి చెప్పిన నిజం

సేవ కోసమో, సమాజాన్ని ఉద్ధరించడానికో నేను నటించడం లేదు. డబ్బు కోసం నటిస్తున్నాం. ఎవరికైనా నా నటన కావాలంటే డబ్బిస్తే నటిస్తా. మిగతా మొగమాటాలు నాకొద్దంటుంది. ప్రీతి, నస్లీ వాడియాతో ప్రేమ కలాపాలు సాగిస్తున్నదని, త్వరలో పెళ్లి చేసుకొని సెటిలైపోయే ఆలోచనలో వుండి ఇలా అందరితో దెబ్బలాడుతుందంటున్నారు.

ఆనందంలో మల్లిక

బాలీవుడ్‌లో శృంగార వాయకి మల్లికా షెరావత్ ఆనంద సాగరంలో మునిగి తేలుతోంది. మర్డర్ సినిమాతో

కొరవ 11వ పేజీలో

నగ్నత్వం నా ఆశల సౌధం

బాలీవుడ్‌లోని హీరోయిన్ల మధ్య పోటీ ఎక్కువై దేహ ప్రదర్శనలో పోటీలు పడుతున్నారు. గతంలో ఒక తెలుగు చిత్రంలోనూ నటించిన నేహాధూపియా నగ్నంగానైనా నటిస్తా, నాకేం ఇబ్బంది లేదని ప్రకటించి సంచలనం సృష్టించింది. జాలీ చిత్రంలో నా వీపు భాగాన్ని నగ్నంగా చూపినప్పుడు మగాళ్లంతా నన్ను సెక్స్ గాళ్ అన్నారు. అయితే పాత్రను

ధూపియా తెగింపు

బట్టి నగ్నంగా అయినా నటిస్తాను. నాకు ఇబ్బందేమీ లేదు. ఎందుకంటే నా క్రమశిక్షణ అలాంటిదంటుంది. మాది ఢిల్లీ. మా నాన్నగారు నేవీలో పనిచేసేవారు. వారు అన్వయ్య వున్నాడు. చిన్నప్పటి నుంచి నాన్నగారి వుద్యోగ రీత్యా చాలా ప్రదేశాలు తిరిగాను. మనుషుల మనస్తత్వం అర్థం చేసుకొన్నాను. నేను పెద్ద అందగత్తెను కాను. అయినా నటనలో నేను పేరు తెచ్చుకోగలను. మగాళ్లంతా నన్ను సెక్సీ

కొరవ 11వ పేజీలో

తారగా వీరప్పన్ భార్య

గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ మరణించినా అతడి ఇమేజ్ తమిళనాడులో బాగానే వుంది. ఆ ఇమేజ్ మంచి అయినా చెడు అయినా దాన్ని క్యాష్ చేసుకొనే ఆలోచనలో వున్నారు సినీ జీవులు. వీరప్పన్ భార్య ముత్తులక్ష్మిని పెట్టి సినిమా తీస్తే బ్రహ్మాండంగా వుంటుందనే ఆలోచన వచ్చింది

త్వరలో తమిళ చిత్రం

ఒక కుర్ర దర్శకుడికి. అతడు నాలుగైదు సార్లు ముత్తులక్ష్మిని కలిసి స్టోరీ వివరించాడట. అయితే సినిమాల్లో నటించే ఆలోచన తనకు లేదన్నట. అయినా అతగాడు ఆమెను ఏదోలా ఒప్పించాలని తిరిగాడు. చివరికి ముత్తులక్ష్మి సరేనందట. వీరప్పన్‌తో మరణించిన అర్జునన్ భార్యకు.

కొరవ 11వ పేజీలో

లక్కీ గర్ల్ స్నేహ

బాలీవుడ్ అందాల రాణి ఐశ్వర్య రాయ్‌కి ప్రతిరూపంగా వున్న స్నేహ ఉల్లాల్‌ని ఇప్పుడందరూ లక్కీ గర్ల్ అంటున్నారు. సల్మాన్‌ఖాన్ సరసన నటించిన తొలి చిత్రం 'లక్కీ' సాధించిన విజయంతో స్నేహకు ఆఫర్ల మీద ఆఫర్లు వస్తున్నాయి. అంతే కాకుండా ఐశ్వర్య రాయ్ తనకొచ్చిన అంతర్జాతీయ ఇమేజ్‌తో అటు హాలీవుడ్‌లోను ఇటు బాలీవుడ్‌లోను బిజీగా వుండడంతో ఆమెతో సినిమాల్ని తీయాలనుకున్న నిర్మాతలంతా స్నేహ చుట్టూ తిరుగుతున్నారు. అయితే వచ్చిన చాలా ఆఫర్లను కాదని సల్మాన్‌ఖాన్ తమ్ముడు హీరోగా నటిస్తున్న చిత్రంలోనే స్నేహ నటించేందుకు అంగీకరించడం ఓ పోషమే. అయితే తొలి చిత్రం సల్మాన్‌తోను, మలి చిత్రం సల్మాన్ తమ్ముడితోనూ నటించడంలో వున్న అర్థానికి పరమార్థం వెతికే పనిలో చాలా మంది వున్నారు. ఇదే విషయాన్ని స్నేహను అడిగితే తొలి చిత్రం లక్కీలో పలికించే అపురూపమైన అభినయాన్ని ఇచ్చిన సల్మాన్‌కు కృతజ్ఞతగా మలి చిత్రంలో ఆయన తమ్ముడితో నటించేందుకు అంగీకరించానంటుంది.

హంగామా పరమ దరిద్ర చిత్రం

ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో వెంకట్ "హంగామా" చిత్రం నిర్మించాడు. హాస్యనటులు ఆలీ, వేణు మాధవ్‌లు కథానాయకులుగా నటించారు. వీరికి జోడీగా జ్యోతి, అభినయశ్రీలు కథానాయికలుగా నటించారు. ఆముక్త మాల్యద ఒక ముఖ్య భూమికను పోషించింది. గుత్తాధిపత్యంతో ఎస్వీ కృష్ణారెడ్డి కథ, స్క్రీన్‌ప్లే వ్రాసి, దర్శకత్వం వహించి సంగీతం కూడా నిర్వహించాడు.

ఒక తండ్రికి ఇద్దరు కొడుకులు పుట్టారు. ఇక వేరే సంతానం లేదు. ఒక కొడుకు (కోట శ్రీనివాసరావు), రెండో కొడుకు (తనికెళ్ల భరణి) అన్నదమ్ములే అయినా ఎప్పుడూ కుమ్ములాడుతూ వుంటారు. వారి భార్యలు కూడా ఒకరితో ఒకరు ఎప్పుడూ పోట్లాడుకుంటూనే వుంటారు. వారికి చెరొక కూతురు వుంటారు. పెద్ద కొడుకు (కోట) తనకు కలెక్టర్ అల్లుడుగా కావాలని ఆశిస్తాడు. ఇక రెండో కొడుకు (తనికెళ్ల) కూడా అదే స్థాయిలో కలలు కంటూ వుంటాడు.

ఎమ్మెస్ నారాయణ, సునీల్ - తండ్రి కొడుకులు. సునీల్ అక్రమ సంబంధంతో పుట్టాడని తనికెళ్ల భరణి విమర్శిస్తాడు. దాంతో అతనిపై కక్ష గట్టిన ఎమ్మెస్ నారాయణ, తనికెళ్ల భరణి. అతని అన్న కోట శ్రీనివాసరావు కూతుళ్లకు అప్రయోజకులను భర్తలుగా అంటగట్టాలని పన్నాగం పన్నుతాడు. చెత్త కుండీల వద్ద చెత్త ఏరుకొని బ్రతుకుతున్న బాలు (వేణుమాధవ్), బద్రి (ఆలీ)లను ఎమ్మెస్ నారాయణ చేరదీసి, వారి వేష భాషలను మార్చి శ్రీమంతుల బిడ్డలుగా

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

తీరుస్తాడు. బాలు, బద్రిలు బొబ్బిలిరాజా కుమారులని కోట, తనికెళ్ల భరణిలను నమ్మిస్తాడు ఎమ్మెస్ నారాయణ. కొండెక్కినంత ఆనందంతో కోట శ్రీనివాసరావు తన కూతురు అభినయశ్రీని బాలూకిచ్చి పెళ్లి జరిపించాలనుకుంటాడు. తనికెళ్ల భరణి కూడా తన కూతురు జ్యోతిని బద్రితో వివాహం జరిపించాలనుకుంటాడు. జమిందారీ బిడ్డలు తమ కోరిక ప్రకారం అల్లుళ్లు అవుతారని ఇద్దరు అన్నదమ్ములు గర్వపడి పోతారు. బాలు, బద్రిలు తమకు కాబోయే భార్యలతో విలాసంగా తిరుగుతుంటారు. అసలు బొబ్బిలిరాజా కుమారుడు ఒక అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. ఆ పెళ్లి అతని తండ్రికి ఇష్టం లేకపోవడంతో రాజా కుమారుడు తన ప్రియురాలితో బయట ప్రపంచంలోకి వచ్చేస్తాడు. బొబ్బిలిరాజా కుమారులుగా వ్యవహరిస్తున్న బాలు, బద్రిలు అతనికి తటస్థ పడతారు. అంతా బొబ్బిలి రాజ భవనానికి చేరుకుంటారు. అక్కడ అంతా గందరగోళం. ఎవరు బొబ్బిలిరాజా కుమారులన్న విషయం తేలక పోవడం. బాలు, బద్రిలు బొబ్బిలిరాజా కుమారులని బొబ్బిలిరాజా అనుచరుడుగా వుంటున్న వ్యక్తి (బ్రహ్మానందం) అసలు విషయం తేలుస్తాడు.

కొరవ 11వ పేజీలో

సిమ్రాన్ మళ్లీ రెడీ

పెళ్లి చేసుకొని గర్భిణి అయిన సిమ్రాన్ ఢిల్లీలో కాపురం పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. భర్త దీపక్ తనను బాగా చూసుకొంటున్నాడని ఇంత పేరు సంపాదించిన దానివి సినిమాలకు దూరం కావడంలో అర్థం లేదని మళ్లీ నటించను ప్రోత్సహిస్తున్నాడని చెప్పింది. ప్రసవానంతరం ఎక్సర్ సైజులు చేసి బాడీ ఫిటినెస్ సరికాగానే మళ్లీ నటిస్తానని వైవాహిక జీవితం నటనకు అడ్డం కాదంటుంది. తాను సినిమాల్లో రిపైర్ అయినట్టు పకటించలేదని గ్యాప్ తర్వాత తన పునరాగమనం తెలుగు సినిమాలతోనే మొదలవుతుందని చెప్పింది. తన భర్త కూడా అందగాడేనని ఆయన్ను నటుడ్ని చేసే ఆలోచన వుందంది. నాకంటూ తెలుగు, తమిళభాషల్లో ఒక గుర్తింపుంది. దాన్ని కాపాడుకుంటాను. కాపురం తీయని బ్రేక్. దీని తర్వాత నటనను కొనసాగిస్తానంది.

CAR ZONE
మీ కార్లకు కావాల్సిన A to Z ఎక్స్‌ట్రా ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film, ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సహా మైన ధరలో అమర్చబడును
Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303

Veda Vyasa school
వేదవ్యాస స్కూల్
Play Class to X Class అడ్మిషన్లు జరుగుచున్నవి. పరీక్షలో మనకి కలదు.
మూలంటి లేఔట్, ఫోన్ : 2302220 / అరవిందనగర్, ఫోన్ : 2341818
జిల్లా 1st Rank - ప్రతిభా అవార్డులు పొందిన సంస్థ
అడ్మిషన్ టెస్ట్ ప్రతి ఆదివారం ఉ॥ 10 గంటలకు

వారఫలాలు

తేది 14-5-2005 నుంచి 20-5-2005 వరకు మంత్రంలో శుభుడు; మీనంలో రాహువు; మేషంలో బుధుడు; వృషభంలో రవి, శుక్రుడు; మిథునంలో శని; కన్యలో గురువు, కేతువు; కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు సంచరిస్తాడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

సమస్యల వత్తిడి, అనారోగ్య బాధలుంటాయి. బంధు, మిత్ర వర్గాలతో విభేదాలుంటాయి. వివాహాలు, విందులు వంటి కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది. కొత్త పరిచయాలు, అధికారవర్గం సహకారం పొందుతారు. వాణిజ్య, వ్యవసాయ రంగాలలోనివారికి పనులు, ప్రయత్నాలు తీరా జనకంగా వుంటాయి. రావలసిన బాకీలు నిలబడి పోవడం, కోర్టు వ్యవహారాలలో వ్యతిరేక నిర్ణయాలుంటాయి. విద్యార్థులకు, ఉద్యోగార్థులకుగాని అనుకూల సమయం కాదు.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2పాదాలు)

ఆర్థికంగా బాగుంటుంది. ఆదాయం పెరిగినా అనవసర ఖర్చులు కూడా వుంటాయి. ఉద్యోగులు విధి నిర్వహణ సమర్థవంతంగా చేస్తారు. అధికారుల అనుకూలత బాగుంటుంది. వాణిజ్య రంగంలో పెట్టుబడులు, ఒప్పందాలు జరుగుతాయి. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. పలుకుబడి బాగుండి అనుకున్న పనులు సక్రమంగా జరుగుతాయి. రాజకీయ వర్గాలకు ప్రత్యర్థుల బాధ ఎక్కువ కాగలదు. విద్యార్థులకు అనుకూల కోర్సులు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు చిక్కులుగానే సాగుతాయి.

మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆదాయ, వ్యయాలు సమానంగా వుంటాయి. ఎవరో ఒకరు ఆటంకాలు కల్పిస్తారు. వాణిజ్యపరంగా మంచి అవకాశాలు, అనుకూలతలుంటాయి. ఆశించినంత మేరకు పనులు జరగవు. స్థిరాస్తుల పరంగా కొంత విభేదాలు కలుగుతాయి. ఉద్యోగార్థులకు మంచి అనుకూలత వుంటుంది. ఉద్యోగులకు పై అధికారుల వల్ల సమస్యలు వస్తాయి. శుభకార్య నిర్ణయాలు మెనుకబడతాయి. రహస్య వ్యవహారాలు, దర్యాప్తులు, అంతరంగిక చర్చలు అనుకూలం. రాజకీయ వర్గాలకు ప్రతిబంధాలు తప్పవు.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

అనుకున్న పనులు జరుగుతాయి. మీ ప్రయత్నాల వల్ల స్నేహ పరిచయాలు పెరుగుతాయి. బిడ్డలు, బంధువర్గాల వల్ల కొద్దిపాటి చికాకులుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది. కాని ఖర్చుల తీవ్ర తను అడ్డుకోలేరు. ఉద్యోగులకు, రాజకీయ వర్గాలకు ప్రతిష్ట, కీర్తి సమర్థత వుంటుంది. శుభకార్య ప్రయత్నాలు మరి కొద్ది రోజులు వాయిదా పడతాయి. వాణిజ్య వర్గాలకు రాబడి పెంచుకొనే అవకాశాలు లభిస్తాయి. పెట్టుబడులు, షేర్లు మొదలగువాటిలో సామాన్య రాబడి వుంటుంది. విద్యార్థులకు మంచి ఫలితాలుంటాయి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

సమర్థతతో పనులు నిర్వహిస్తున్నా వత్తిడి ఎక్కువగా వుంటుంది. పెండింగ్ పనులు కొనసాగి సంతృప్తి కలుగుతుంది. పెట్టుబడి రంగాలలో అవకాశాలొస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్య ప్రయత్నాలు అనుకూలంగా వుంటాయి. వాణిజ్య, వ్యవసాయ వర్గాల వారికి లాభాలు పొందే అవకాశం వుంది. దూర ప్రాంతాలలో ఉద్యోగ, వ్యాపారాలకు అవకాశాలు లభిస్తాయి. రాజకీయ వర్గాల వారికి ప్రాబల్యం బాగుంటుంది. క్రయవిక్రయాలు నిర్ణయం అవుతాయి.

కన్య

(ఉత్తర 2,3, 4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

వాణిజ్య రంగాల వారికి ఆర్థిక ఇబ్బందులుంటాయి. రుణం చేయవలసి వస్తుంది. వారాంతంలో పనిభారం, వత్తిడి ఎక్కువగా వుంటుంది. ఆర్థికస్థితి సామాన్యంగా వుండి జమ ఖర్చులు సమానమవుతాయి. ఉద్యోగులు, పై అధికారుల విమర్శలు ఎదుర్కోవలసి రావచ్చు. పెట్టుబడి, షేర్ల రంగాలలో ఆశించినంత ప్రయోజనం వుండదు. అన్నదమ్ములతో సమస్యలు వస్తాయి. రాజకీయ వర్గాలలో ప్రత్యర్థుల విమర్శలు తప్పవు. విద్యార్థులకు బాగుంటుంది. వస్తు నష్టముంటుంది.

పంచాంగం

మే తిథులు

వైశాఖ శుద్ధ

14 శని షష్టి రా8.40గం.ల వరకు
15 ఆది సప్తమి రా10.40గం.ల వరకు
16 సోమ అష్టమి రా12.32గం.ల వరకు
17 మంగళ నవమి రా2.12గం.ల వరకు
18 బుధ దశమి రా3.23గం.ల వరకు
19 గురు ఏకాదశి రా4.07గం.ల వరకు
20 శుక్ర ద్వాదశి రా4.20గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆర్థికస్థితి బాగుంటుంది. రాజకీయ వర్గాలకు విమర్శలు తప్పవు. వాణిజ్య పరంగా లాభాలుంటాయి. ఆస్తుల క్రయ విక్రయాలు నిర్ణయమవుతాయి. జాయింట్ భాగస్వామ్యాలకు అవగాహన అనుకూలత వుంటుంది. పెండింగ్ వ్యవహారాలు మళ్లీ సానుకూలమవుతాయి. విద్యార్థులకు కొద్ది సమస్యాత్మక సమయం. శుభకార్య నిర్ణయాలు చిన్నచిన్న విషయాల వల్ల నిలబడతాయి. కుటుంబ సౌఖ్యం వుంటుంది. ఉద్యోగులు మాత్రం పై అధికారుల వల్ల కష్టపడవలసి వుంటుంది.

వృశ్చికం

(విశాఖ4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వాణిజ్య వర్గాల వారికి ఆర్థికంగా ఇబ్బందులుంటాయి. అనుకున్న పనులు సవ్యంగా సాగవు. సన్నిహితులు, బంధువుల వల్ల పనులలో మీకు ఇబ్బందులుంటాయి. కుటుంబ సౌఖ్యముంటుంది. కోర్టు వ్యవహారాలు ప్రతికూలమే. పెట్టుబడులు, షేర్ల విషయాలలో తొందరపడవద్దు. శుభకార్య ప్రయత్నాలు నిలబడతాయి. ఉద్యోగులు పై అధికారుల వద్ద గుర్తింపు పొందుతారు. విద్యార్థులకు మంచి కోర్సులలో ప్రవేశం వుంటుంది. రాజకీయ వర్గాలకు ప్రాబల్యం పెరుగుతుంది. రావలసిన బాకీలు యథాతథంగానే వుంటాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆర్థికంగా బాగుంటుంది. ఆదాయం పెరగడానికి కృషి చేస్తారు. అయినా అనుకోని విధంగా ఖర్చులు పైన బడతాయి. కుటుంబ వ్యక్తులొకరికి ఆరోగ్యం సరిగా వుండదు. వాణిజ్య వ్యవసాయ రంగాలలో అభివృద్ధి అవకాశాలు, భాగస్వామితో అవగాహన కుదురుతుంది. విద్యార్థులకు మంచి అనుకూల సమయం. రాజకీయ వర్గాలకు ప్రత్యర్థుల ఆరోపణల బాధ ఎక్కువగా వుంటుంది. మంచి పథకాలు తయారు చేసుకొంటారు. అనుకున్న పనులు సవ్యంగా జరిగిపోతాయి. ఉద్యోగావకాశాలు, ప్రయాణ ప్రయత్నాలు అనుకూలించే సమయం. శుభకార్య ప్రయత్నాలకు అవరోధాలుంటాయి.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3, 4పాదాలు, శ్రవణం, ధనిష్ఠ1,2పాదాలు)

ఆరోగ్యం సరిగా వుండక బాధపడతారు. కుటుంబ, ఆర్థిక విషయాలలో ఒకటి, రెండు పొరపాటు నిర్ణయాలు జరుగుతాయి. ఆర్థికంగా బాగా వుంటుంది. కాని అనవసర ఖర్చులు తప్పవు. వాణిజ్య, వ్యవసాయ రంగాలలో లావాదేవీలు బాగుండి రాబడి పెరుగుతుంది. పిల్లలకు సంబంధించిన మంచి వార్తలు వింటారు. ఉద్యోగులకు, అధికారుల సహకారం బాగుంటుంది. శుభ కార్యాలు నిర్ణయం కావడం జరుగుతుంది. అనుకున్న పనులు జరగడం, స్థిరాస్తుల పథకాలు నిర్ణయం కావడం వుంటుంది.

కుంభం

(ధనిష్ట 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

వాణిజ్య, వ్యవసాయ, పెట్టుబడి రంగాలలో అవకాశాలు బాగుండి, మంచి పార్టీలు దొరుకుతారు. ఆర్థిక స్థితి బాగుంటుంది. విద్యార్థులకు ఉత్తమ కోర్సులలో అవకాశాలు, శుభకార్యాలలో పాల్గొనడం, స్థిరాస్తుల నిర్ణయాలు పరిష్కారం కావడం జరుగుతుంది. తొందరపాటు, కోపం ఎక్కువగా వుంటుంది. కుటుంబంలో చిన్న చిన్న కలతలుంటాయి. విద్య, ఉద్యోగపరంగా ప్రయాణాలకు అనుకూల సమయం. వారాంతంలో కొద్దిపాటి ఆరోగ్యం లోపిస్తుంది. రావలసిన బాకీలు కొంత వరకు అందుతాయి.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

అనుకున్న పనులు సవ్యంగా జరుగుతాయి. ఆదాయానికి తగిన ఖర్చులు కూడా పెరుగుతాయి. కొత్త వస్తువులు, ఆస్తుల లావాదేవీలు నిర్ణయమవుతాయి. ప్రతి పనిలో ఆందోళన వుంటుంది. శుభ కార్యాలు నిర్ణయం కాగల అవకాశాలున్నాయి. వాణిజ్య పరంగా అభివృద్ధి వుంటుంది. ఆదాయాభివృద్ధికి పథకాల నిర్ణయం చేస్తారు. ఉద్యోగార్థులకు అవకాశాలు లభిస్తాయి. రాజకీయవర్గాల వారికి మంచి ప్రాబల్యం వుంటుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

సిగ్గు చేటు

నెల్లూరు ఎసి స్టేడియంలో స్విమ్మింగ్ పూల్‌కు ప్రారంభోత్సవానికి ముందే పగుళ్లు వచ్చాయి. అంటే ఈ పని ఎంత బాగా జరిగిందో అర్థం చేసుకోవచ్చు. స్టేడియం అధికారితమ తప్పుడు తనాన్ని బయట పడనీయకుండా పగుళ్లు రావా అని చెప్పడం కన్నా దారుణమింకొకటి లేదు. పది కాలాల పాటు మన్నవలసిన పనులను కూడా ఇంత దారుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చెయ్యడం - జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దీన్ని చూస్తూ వూరుకోవడం బాగోలేదు.

నెల్లూరు — టి.వి.నారాయణ

ఎందుకీ వ్యాట్?

రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన విలువ ఆధారిత పన్ను 'వ్యాట్' ప్రజల కడుపులు కొట్టి ఖజానా నింపుకోవడం పద్ధతిగా వుంది. బజారులో నిత్యావసర వస్తువులు పప్పు, ఉప్పుల దగ్గరి నుంచి అన్ని కిరాణా వస్తువులు కిలోకు నాలుగు రూపాయల దాకా పెరిగాయి. ఈ పెరుగుదల టాక్స్ రూపేణా జరిగిందని వర్తకులు చెబుతున్నారు. తలసరి ఆదాయం తక్కువతో బతికే జనాభా గల మన దేశంలో ఈ వ్యాట్ వల్ల సామాన్యుల బతుకు మరింత భారంగా మారిందనాలి.

కావలి — వి.ప్రభాకర్

ఆవాసాల మధ్య పరిశ్రమలు

నెల్లూరు నర్తకి హాలు ఎదురుగా వున్న ఆర్ఆర్ వీధిలో గ్లాస్ పాలిష్ మిషన్ మూడేళ్లుగా నడుస్తుంది. దీని నుంచి వెలువడే దుమ్ము వల్ల ఈ ప్రాంతంలో నివాసముంటున్న ప్రజల ఇళ్లు, వళ్లు గుల్లవుతున్నాయి. కార్పొరేషన్ కమిషనర్, పొల్యూషన్ బోర్డు, జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్లినా పట్టించుకోలేదు. నగర నడిబొడ్డులో ప్రజల ఆరోగ్యాలను హరించే పరిశ్రమలకు అనుమతినివ్వడం సమంజసమా?

నెల్లూరు — ని.వెంకటరమణామూర్తి

వృక్ష విలాపం

ఏపుగా పెరిగిన వృక్ష రాజాలను నరికించిన అధికారుల చర్య సతత హరితానికి గొడ్డలి పెట్టు. కావలసిన దానికన్నా అధిక ఉత్సాహం ఎన్నడూ మంచిది కాదు. ఆనాడు కరుణశ్రీ గారు పుష్ప విలాపం పద్యాల రచనలతో ఓ విప్లవం కుసుమ ప్రియుల, ప్రియురాళ్ల మనోవీధిలో కల్పించారు. ఈనాడు కూడా అలాంటి మరో వృక్షశ్రీ వృక్ష విలాపాన్ని రచించే అవసరం వుంది.

హైదరాబాద్ — ప్రొ। కె.నాగరాజరావు

తాగునీటి కష్టాలు

జిల్లాలో ఎండలు ముదరడంతో ప్రజలు నీటికోసం కొట్టుమిట్టాడుతున్నారు. నెల్లూరు కార్పొరేషన్ సరఫరా చేసే నీళ్ల మీద నమ్మకం లేక వివిధ కంపెనీలు క్యాన్లలో అమ్ముతున్న నీటిని ప్రజలు కొని తాగుతున్నారు. నీరు కూడా ఉప్పు, చింతపండు కొన్నట్లు ఇప్పుడు కొని తాగాల్సి రావడానికి ప్రభుత్వ అసమర్థతే కారణమనాలి. మంచినీళ్లు అందని వాళ్లు ఫోన్ చేస్తే 24 గంటల్లో సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి ఘనంగా ప్రకటిస్తున్నారు. నెల్లూరు నగరంలోని కొళాయిల్లో కనీసం గంట పాటు కలుషితం కాని నీళ్లు సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకొంటే అదే పదివేలు.

నెల్లూరు — కె.హరినా

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

పాయసమ్ము క్రొత్త ఫక్కి ద్రొక్కి
గేదె పెరుగు గిరుగు నాదాక రాలేదు
తిన్న వారినడిగి తెలుసుకోండి

- శివారెడ్డి

కర్నూలు వార్తలు - విశేషాలు

* కర్నూలులో నిర్మాణమౌతున్న క్రొత్త శాసన సభ భవనానికి 'ప్రకాశం మహల్' అని నామకరణం చేస్తారట. అభినందించదగ్గ నిర్ణయం.
* ఆంధ్రదేశ కేంద్ర గ్రంథాలయాన్ని గుంటూరులో నెలకొల్పుతారట.
* జిల్లా బోర్డుల ఆదాయాన్ని పెంచుటకు స్టాంపు డ్యూటిపై నూటికి 4 వంతులుగా వున్న సర్‌ఛార్జి 5వంతులుగా పెంచబడుతుంది.
* ఒకటికన్నా ఎక్కువ వాయిదాలు చెల్లించవలసిన వారి నుంచి ఒక్క వాయిదా సొమ్ము మాత్రం వసూలు చేయమని ప్రభుత్వం వుత్తర్వు జేసింది.
* వాల్తేరులో ఒక యింజనీరింగు కాలేజిని ఈ సంవత్సరమే ప్రారంభించుటకు ఆలోచించమని ఆంధ్ర ప్రభుత్వం ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని కోరిందట. ఇది వరకు అనంతపూరు, కాకినాడలలో రెండు ఇంజనీరింగు కళాశాలలున్నాయి.

నిర్మాణము

చాంద్రమాన పార్థివ నామ సంవత్సర చైత్ర బహుళ దశమి
మంగళవారమునకు సరియగు తేది:3-5-2005 ఉదయం గం.11-00లకు

మా అమ్మగారైన గన్నవరం కృష్ణవేణమ్మ గారు

(నెల్లూరు వాస్తవ్యులు కీ.శే. డాగన్నవరం నరసింహము గారి ధర్మపత్ని)

స్వర్గస్థులైనారు. దశాహము (ధర్మోదకములు) 12.5.2005 గురువారం నాడు
భారత్ సేవాశ్రమ సంఘం (థ్రీయర్ ట్యాంక్ బండ్ రోడ్డు,
హైదరాబాద్ - 500 080)లో జరుగును.

గన్నవరం రవిప్రసాద్ శర్మ (బెంగుళూరు) ఫోన్: 080 - 26238549
గన్నవరం సీతారామ రవి (హైదరాబాద్) ఫోన్: 040 - 27144778.

బ్రతికేదెలా?

4వ పేజీ కొరవ

కిటకిటలాడుతున్నాయి. గర్భిణీ స్త్రీలు వేసవి తాపాన్ని తట్టుకోలేక తల్లడిల్లి పోతున్నారు. పసి పిల్లలను ఎండబారిన పడకుండా చూసేందుకు తల్లితండ్రులు నానా పాట్లు పడుతున్నారు. అరటి ఆకులలో పండబెట్టడం, తియ్యాలల చుట్టూ చల్లటి గుడ్డలు కట్టడం వంటివన్నీ చేస్తున్నారు. రేకుల ఇళ్లలో వుండే వారికి నిప్పుల కుంపటిలో వున్నట్లుంది. శ్లాబు ఇళ్లలో పగలు ఒక మోస్తరుగా వున్నా రాత్రి వేళల్లో గోడలు వెచ్చని ఆవిర్లు వదులుతుండడంతో ప్రజలకు నిదురలేని రాత్రిళ్లు మిగులుతున్నాయి. ఎండ తీవ్రత నుంచి తప్పించుకొనేందుకు స్థాయిని బట్టి ఇళ్ల పైకప్పులపై కూలింగ్ హోమ్ సున్నపుపూత, ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషనర్లు వాడుతున్నారు. రేకుల ఇళ్లపై గడ్డి, తాటి మట్టలు పర్చుకొంటున్నారు. ఎండల మూలంగానేమో ఎసిల అమ్మకం ఈ యేడాది రికార్డు స్థాయిలో పెరిగింది. ఎండల దెబ్బతో లోకల్ డ్రింకులు, ఐస్ క్రీముల రేట్లు పెరిగాయి. ఆకు కూరలు, కూరగాయల రేట్లు మెల్లమెల్లగా కొండెక్కి కూర్చొంటున్నాయి. ఎండ ఈ వారంలో పెరిగినట్లు రోజు రోజుకు పెరుగుతూ పోతే ఆరోగ్యవంతులు సైతం తట్టుకోవడం కష్టమే.

పర్యాటక ప్రగతిని పట్టించుకోరా?

నెల్లూరును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ఆశయాలకు తగ్గ నిధులు లేకపోవడంతో పర్యాటక ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా వుంది. చెన్నై - తిరుపతికి మధ్యలో నెల్లూరు వుండడం వల్ల ఈ ప్రాంతాలకు వెళ్లే యాత్రికులను ఆకట్టుకొనేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని చేస్తున్న ప్రకటనల్లో ఆశించిన స్థాయిలో ప్రగతి కన్పడడం లేదు. మంచి పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం వద్ద 13.5లక్షల రూపాయల వ్యయంతో అతిథి గృహం కట్టారు. కాని ఇక్కడకు వెళ్లిన యాత్రికులకు భోజనం దొరకదు. దొరవారిసత్రం దగ్గర పర్యాటకశాఖ కట్టిన పున్నమి రెస్టారెంట్లు సరైన నిర్వహణ లేక మూతపడ్డాయి. జొన్నవాడ దేవస్థానం వద్ద 5.5లక్షల వ్యయంతో స్నాన ఘట్టాలు, మరుగుదొడ్లు నిర్మించారు. ఇంకా లెక్కలేనన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పించాల్సి వుంది. నెల్లూరు రంగనాయకులపేట దేవస్థానంలో 10 లక్షల వ్యయంతో గాజు



చేజర్ల మండలం వావిలేరు గ్రామంలో జరిగిన ప్రజాపథం కార్యక్రమంలో ఆహార హామీ పథకం క్రింద బియ్యం పంపిణీ చేస్తున్న రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి.

అశ్లీల జోరు

4వ పేజీ కొరవ

సాగుతూనే వుంది. అశ్లీల చిత్రాల పోస్టర్ల వల్ల మహిళలు, విద్యార్థినులు రోడ్లపై నడిచే పరిస్థితి లేకుండా పోతుంది. బస్టాపులు, కాలేజీల వద్ద ఈ పోస్టర్లు ధైర్యంగా అంటిస్తున్నారు. ఆరు నెలల క్రితం అనిత, లీలామహల్ థియేటర్ల వద్ద అశ్లీల పోస్టర్ల దగ్ధం కార్యక్రమం జరిగింది. పోస్టర్ల వద్ద ఆకతాయిలు చేరి దారిన పోయే మహిళలను, విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్నారు. డిగ్రీ, ఇంటర్ చదివే విద్యార్థులతో పాటు వృత్తి పనులు చేసుకొనే వారినీ ఈ పోస్టర్లు పెడత్రోవ పట్టిస్తున్నాయి. అశ్లీల సినిమాల ప్రదర్శనలను ఆపలేక పోయినా కనీసం పోస్టర్ల ప్రదర్శనను ఆపేలా పోలీసులు చర్యలు తీసుకోవాల్సి వుంది.

తెలుగు మహిళలు

4వ పేజీ కొరవ

నెల్లూరు సెంట్రల్ డ్రగ్‌స్టోర్‌లో జరిగింది. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అర్బన్ హెల్త్ సెంటర్లు సందర్శించినప్పుడు తమకు పరికరాలు, బెడ్స్ కొరత వున్నాయని మెడికల్ ఆఫీసర్లు చేసిన ఫిర్యాదులకు స్పందించి రాష్ట్ర అధికారులతో ఆయన మాట్లాడి ఈ పరికరాలు తెప్పించారు. ఐరన్ బెడ్స్, ఆక్సిజన్ సిలిండర్లు, నీడిల్ హీటర్లను ఎమ్మెల్యే వివేకానందరెడ్డి చేత పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మెడికల్ ఇంజనీర్ మస్తానయ్య, సెంట్రల్ డ్రగ్‌స్టోర్ చీఫ్ ఫార్మసిస్ట్ టి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కల్తీ

4వ పేజీ కొరవ

ఆ తర్వాత తమ విధులే మర్చిపోయారు. ప్రజలు వాడే నిత్యావసర వస్తువులకు ఆకర్షణీయ రంగు కోసం ప్రాణాలకు హాని చేసే పదార్థాన్ని వాడుతున్నారు. ఇవ్వడంలేదు. సూనెల్లో కల్తీ మరీ ఎక్కువగా వుంది. బిస్కెట్లు, చాక్లెట్లు, కూల్‌డ్రింకులు కాలం చెల్లినవి అమ్ముతున్నారు. తినుబండారాలు దుమ్ము, ధూళి నిండినవి అమ్ముతున్నా అడగరు. ఐస్‌ఫ్రూట్‌లతో టైఫాయిడ్ విజృంభిస్తున్నా పట్టించుకోరు. కర్మకాలి ఒకవేళ కల్తీ వస్తువులను పట్టుకొన్నా హైదరాబాద్‌కు రసాయనిక పరీక్షలకు పంపే సమయంలో వీటిని మార్చేస్తున్నారు. లంచానికి ఆశపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడడం కార్పొరేషన్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు తగునా గాక తగదు.

బదిలీలలు

4వ పేజీ కొరవ

తర్వాతనైనా నగరంలో శాంతి భద్రతలు, సింగిల్ నెంబర్, వ్యభిచారం, పోలీస్ స్టేషన్ పంచాయతీలు జరుగుతున్న పరిస్థితుల్లో మార్పులొస్తాయని ఆశిద్దాం.

దళారీ వైకల్యం

4వ పేజీ కొరవ

వైద్య నిపుణులు, సూపరింటెండెంట్, డిసిహెచ్‌ల సమక్షంలోని కమిటీ నిర్ధారించి సర్టిఫికేట్ యిస్తుంది. ఈ కమిటీ సభ్యులను వివిధ రకాలుగా సంతృప్తి పర్చి సర్టిఫికేట్ ఇప్పించే దళారులు ఎక్కువయ్యారు. వికలాంగులకు ఇచ్చే సర్టిఫికేట్లలో ప్రధానంగా రెండు రకాలున్నాయి. మొదటిది మెడికల్ సర్టిఫికేట్, రెండో రకం ఫిజికల్ సర్టిఫికేట్. మూత్ర పిండాలు, గుండె జబ్బులు, క్యాన్సర్ వ్యాధులతో బాధపడే వారికి ఇచ్చేవి మెడికల్ సర్టిఫికేట్లు. గుడ్డి, చెవిటి, మూగ, శరీరంలోని ఇతర అంగ వైకల్యాలతో బాధపడే వారికి ఇచ్చేవి ఫిజికల్లి హ్యాండికాప్డ్ సర్టిఫికేట్లు. మెడికల్ సర్టిఫికేట్లలో వ్యాధి శాతం పొందు పర్చాల్సిన అవసరం లేదు. ఫిజికల్లి హ్యాండికాప్డ్ సర్టిఫికేట్లలో మాత్రం 45 శాతం పైన వున్నట్లు డాక్టర్లు వ్రాస్తేనే వివిధ రాయితీలు వస్తాయి. బస్సు, రైళ్లలో ప్రయాణం చేందుకు రాయితీలిస్తారు. వివిధ ప్రభుత్వ పథకాల మంజూరుకు దరఖాస్తు చేయవచ్చు. వివిధ ప్రభుత్వ వుద్యోగాలకు దరఖాస్తు పెట్టుకోవచ్చు. ఈ డిమాండ్‌ను ఆధారంగా చేసుకొని పెద్దాస్పత్రిలో సోమవారం సర్టిఫికేట్లు ఇప్పిస్తామని చెప్పే దళారుల గుంపు ఎక్కువయ్యింది. ఇచ్చే మొత్తాన్ని బట్టి అంగవైకల్యం శాతం ఎక్కువ వేసేటట్లు చేస్తున్నారు. పెద్దాస్పత్రిలో జరుగుతున్న ఈ అక్రమ తంతుపై విజిలెన్స్ కన్నేయాల్సిన అవసరం వుంది.

వల్లకాడు

4వ పేజీ కొరవ

రోజూ పెద్దల సమాధులకు పూజ జరపను వెళ్లిన వ్యక్తులకు వారి పెద్దల సమాధులు కన్పడడం లేదు. దురాక్రమణకు గురైపోయి వుండడంతో ఆందోళన వ్యక్తం చేయడం మినహా మరోదారి కానరావడం లేదు. హిందూ శ్మశాన వాటికల్లో ముళ్ల కంపలు, పొదలు, మురుగు కాల్వలు ప్రవహిస్తున్నాయి. నగరంలోని ముస్లిం, క్రైస్తవ శ్మశాన వాటికలను చూసైనా కార్పొరేషన్ అధికారులు హిందూ శ్మశాన వాటికలను దురాక్రమణల పాలు కాకుండా చూడడంతో పాటు శుభ్రంగా వుంచాల్సిన అవసరం



సంగంలో జరిగిన ప్రజాపథం కార్యక్రమంలో మాట్లాడుతున్న తుంగా దయాకర్‌రెడ్డి, వేదికపై రాపూరు ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డి, చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, తదితరులున్నారు.

బుల్లితెర

9వ పేజీ కొరవ

అదే తరహాలో సాగే కథాంశంతో వుండడంతో నటించేందుకు అంగీకరించానని చెప్పింది. ఇప్పటి వరకు సోని టివిలో ప్రసారమైన 'అహత్' థ్రిల్లర్ సీరియల్ విశేష ప్రేక్షకాదరణ పొందింది. దీనికి సీక్వెల్‌గా రూపొందిస్తున్న అహత్-2లో ఊర్మిళ నటిస్తోంది. తొలి ఎపిసోడ్ మే 20న ప్రసారమవుతుంది.

ఆశల సౌధం

9వ పేజీ కొరవ

హాట్ బేబీ అంటున్నారు. మహిళలు కూడా మెచ్చుకొనేలా భవిష్యత్తులో నటిస్తా. నగ్నత్వాన్ని ప్రేక్షకులు ఒక కళగా చూస్తే ఏ ఇబ్బంది లేదంటుంది.

మన్మధ బాణం

9వ పేజీ కొరవ

కనువిందు చేయడంలో తప్పేముందని ప్రశ్నిస్తోంది పాయల్. ఎక్స్‌పోజింగ్‌లో నా లిమిట్స్ నాకు తెలుసు. వాటిని క్రాస్ చెయ్యను. ఎక్స్‌పోజింగ్ ఆహ్లాదం కల్గించాలి. అశ్లీలంగా అన్పించకూడదు. నేను అదే చేస్తున్నానంటుంది.

వీరప్పన్ భార్య

9వ పేజీ కొరవ

వీరప్పన్ సోదరుడికి కూడా నటనావకాశాలు వస్తున్నాయి. వాళ్లిద్దరూ ఇప్పటికే 'పాడలి పాడుతుమ్ పాడు' చిత్రంలో నటిస్తున్నారు. ఇది రాజకీయ వ్యంగ్య చిత్రం. ఈ చిత్ర దర్శకుడు రంజిత్. ఇందులో వీరప్పన్ పాత్ర వుంది.

డబ్బు కోసం

9వ పేజీ కొరవ

యువ ప్రేక్షకుల ఆరాధ్య తారగా మారిన ఆమె 'దిమితో' సినిమాలో కుంగ్‌ఫూ స్టార్ జాకీచాన్ సరసన నటించిన సంగతి తెలిసిందే. జాకీతో నటించిన తొలి భారతీయ తారగా పేరు తెచ్చుకొన్న ఆమెకు ఇప్పుడు మరో సంతోషకర వార్త చెవిన పడింది. త్వరలో పారిస్‌లో జరిగే కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో 'దిమితో' సినిమా ప్రీమియర్‌కు హాజరు కావాల్సిందిగా ఆమెకు ఆహ్వానం అందింది. అంటే కేన్స్‌లో జాకీతో పాటు ఆమెకు స్వాగతం పలికేందుకు రెడ్ కార్పెట్ సిద్ధమవుతుంది. రెండేళ్ల క్రితం కేన్స్‌లో ఐశ్వర్యరాయ్ మెరుపులు విరజిమ్మగా ఈసారి ఆ అవకాశం మల్లిక చేజిక్కించుకున్నది. ఇంతకంటే ఆనందకరమైన విషయం భారతీయ తారకు వేరే ఏముంటుంది?

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

ఎస్వీ కృష్ణారెడ్డి వ్రాసిన కథ చాలా అసహజంగా వుంది. స్క్రీన్‌ప్లే నడక తీరు చిత్రాన్ని దెబ్బతీసింది. సన్నివేశాలు నీరసంగా కొన్నిచోట్ల అసహ్యంగా వున్నాయి. వేణుమాధవ్ తనకంటే బలవంతుడైన వ్యక్తితో ఫైట్లు చేసి అతన్ని పడగొట్టడం, తన నోట్లోంచి ఒక వేరు బయటకు తీసి ఈ వేరు శక్తి వల్లనే అతన్ని ఓడించానని నమ్మించి, ఆ వేరు ముక్కల్ని ఆ చుట్టూ చేరిన వారికి అమ్మి సొమ్ము చేసుకొని, అందులో కొంత డబ్బు ఓడిపోయినట్టు నటించిన వ్యక్తికి ఇవ్వడం, అన్న దమ్ములుగా వున్న కోట శ్రీనివాసరావు, తనికెళ్ల భరణిలు ఒకరి చెరును మరొకరు కోరుకోవడం, తిట్టుకోవడం తమకు కలెక్టర్ అల్లుడు కావాలని ఆశించడం, ఎమ్మెస్ నారాయణ వారిమీద పగతో బాలు, బద్రి అనే అనాథ యువకులను బొబ్బిలి రాజా కుమారులుగా మార్చి ఆ అన్నదమ్ముల కూతుళ్లకు అంటగట్టడం, అన్నదమ్ముల భార్యలు కూడా కొట్లాడుకోవడం, ఈ అంశాలన్నీ చౌకబారుగా వున్నాయి. వెగటు పుట్టిస్తున్నాయి. ఈ అంశాల ద్వారా హాస్యం ఆశించిన దర్శకునికి నిరాశే మిగిలింది. జనార్దన మహర్షి వ్రాసిన మాటల్లో హాస్యం దొర్లక పోగా, అశ్లీలత చోటు చేసుకుంది. తన చిత్రాలు అశ్లీలతను దూరంగా వుంచే ఎస్వీ కృష్ణారెడ్డి ఈ చిత్రంలో తన విజయానికి అశ్లీలతను ఆశ్రయించడం శోచనీయం. సంగీతం చప్పగా వుంది. శ్రీనివాసరెడ్డి కెమెరా కొంత నయం.

ఆలీ, వేణుమాధవ్‌లు తమ పాత్రలను చక్కగా పోషించారు. జ్యోతి, అభినయశ్రీ, ఆముక్త మాల్యదలకు నటనకు అవకాశం చిక్కలేదు. మొత్తం మీద చిత్రం కనిష్ట స్థాయికి దిగజారింది.

దేహాలం



మా తండ్రిగారైన **మొగల్ హాజీబ్ బేగ్**
తేది 7-4-2005 గురువారం స్వర్గస్థులైనారు.
తేది 15-5-2005 ఆదివారం సాయంత్రం 7గంటలకు "దేహాలం" కావలి పాత్ర వీధిలోని మొగల్ హాజీబ్ బేగ్ షాదీ మంజిల్ (MHB) నందు జరుగును.

Registered : RN 1156 / 57

No. PMG / VJ / 9 - 8 / 03

ప్రజాపథం

5వ పేజీ కొరవ

విద్యుత్ పథకం, సాగునీటి ప్రాజెక్టుల వివరాల గూర్చి ప్రజలకు తెలియజేశాం. జన్మభూమి పథకంలోలా 1600 కోట్ల స్వాహా లేదు. నేరు - మీరు కార్యక్రమంలో మాదిరి 2,500 కోట్లు తినేయలేదు. పనికి ఆహార పథకంలో 5వేల కోట్ల రూపాయల బియ్యం బొక్కే కార్యక్రమం చేపట్ట లేదన్నారు. తొమ్మిదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధికి చర్యలే తీసుకోలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కావలి కాల్వకు 36 కోట్లు, సోమశిల దక్షిణ కాల్వకు 28కోట్లు, ఉత్తర కాల్వకు 29 కోట్లు, ప్రాజెక్టు పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు 4 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు అయ్యి పనులు జరుగుతున్నాయన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టులో భాగంగా బ్రాంచి కాలువల నిర్మాణానికి 318 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు.

జంకుతున్న దామిశెట్టి సోదరులు

కావలి పెద్ద చెరువు సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన సర్వాయపాళెం మాజీ సర్పంచ్ పార్థసారథిరెడ్డి రాజకీయ పునఃప్రవేశం తమ ఎదుగుదలకు ఆటంకం అవుతుందని ప్రస్తుతం ఇక్కడ రాజకీయం నడుపుతున్న దామిశెట్టి సోదరులు జంకుతున్నారు. అందువల్లే ప్రతిపక్షానికి చెందిన తెలుగుదేశం నాయకులు సైతం పార్థసారథి రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచినా మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసి సభ్యులుగా వున్న దామిశెట్టి సోదరులు ఎమ్మెల్యే పార్వతమ్మ పద్ద పార్థసారథి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. పార్వతమ్మ వారి వాదనను తిరస్కరించడంతో తప్పనిసరై నేరు మూసుకోవాల్సి వచ్చిందని మదన పడుతున్నారు. పార్థసారథిరెడ్డి గతంలో సర్వాయపాళెం సర్పంచ్‌గా పనిచేశారు. ఆయనకు రాజకీయంగా వున్నత స్థాయిలో మంచి పలుకుబడి వుంది. పైగా ఎత్తులకు పైఎత్తులు వేసే జిత్తులు మారి వ్యక్తని పేరుంది. అయితే ఆర్థిక కారణాల వల్ల కొంతకాలం రాజకీయాలకు దూరంగా వుండడంతో కావలి మండలంలో దామిశెట్టి సోదరులు చక్రం తిప్పుతున్నారు. పార్థసారథి రెడ్డి పునఃప్రవేశంతో తమ ఆధిపత్యానికి గండి పడుతుందని భావించి ఉద్దేశ పూర్వకంగా ఆయన్ను వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. ఈ ఎన్నికతో కావలి కాంగ్రెస్‌లో గ్రూపుల పోరు అధికమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి.

ఎం.ఇ.ఓ.

5వ పేజీ కొరవ

సంవత్సర కాలంగా సెలవు పెట్టకుండా గైర్హాజరవుతున్న ఉపాధ్యాయునికి పూర్తి జీతం ఇచ్చి అందులో సగం తన వాటాగా తీసుకొన్న ఘనుడీయన. ఈ ఎంఇఓ పనితీరుపై డిఇఓనే స్వయంగా విచారణ చేయాల్సి వుంది.

విజయం సాధించిన వారు ...
ఎప్పుడూ ఆనందంగా ఉంటారు...
రవీంద్రభారతి విద్యార్థుల్లా...

S.S.C - 2005 ఫలితాలలో రాష్ట్రంలో మా విద్యార్థుల ప్రతిభ

K.Subhash

State 6th



575/600

HT.No: 0989837

S.S.C - 2005 మార్కుల విశ్లేషణ


500 మార్కులకు పైగా సాధించినవారు	:	33
450 మార్కులకు పైగా సాధించినవారు	:	28

మ్యాథ్స్ ఎనాలసిస్

మార్కులు	విద్యార్థులు
100-100	04
90-99	37
80-89	37

సైన్స్ ఎనాలసిస్

మార్కులు	విద్యార్థులు
100-100	02
90-99	27
80-89	29




బాలబాలికలకు వేరు వేరు
హాస్టల్ వసతి కలదు

నర్సరీ నుండి 10వ తరగతి వరకు
(Day & Residential)
అడ్మిషన్లు జరుగుచున్నవి

రవీంద్ర భారతి స్కూల్
► నెల్లూరు ► హైదరాబాద్ ► తిరుపతి
ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు. ఫోన్: 2334748, 2303052


అభినందన మందార మాల!




శ్రీ కాకాడి గోవర్ధనరెడ్డి గారు
పిసిసి సభ్యులు



వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి



ఆనం రామనారాయణరెడ్డి
ఎమ్మెల్యే రాపూరు



కాకాని రమణారెడ్డి
మాజీ సమితి అధ్యక్షులు

కాకాని వంశోద్ధారకుడు, నిత్యం పార్టీ కార్యకర్తలకు అండదండలు అందించే
మనసున్న మనిషి, పార్టీ పట్ల నిబద్ధత గల సైనికుడు

గోవర్ధనరెడ్డి గారు

పిసిసి సభ్యునిగా ఎన్నికైన వేళ మాకందరికీ ఆనందహేళ.
ఆయన భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదిగి
ప్రజాభిమానం నిండుగా పొందాలని మనసారా కోరుకుంటున్నాం.



యూత్ కాంగ్రెస్ కమిటీ
పొదలకూరు